


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 30-10-2018 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 42 సంచిక : 43 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# దుష్ప్రచారం తగదు

- జగన్ దాడిపై మాకేం సంబంధం లేదు
- సీబీఐ పరిణామాలు దేశ ప్రతిష్టకే మచ్చ
- స్వయంకృషితో అభివృద్ధి ఆగకుండా చూశాం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



అమరావతి:విశాఖ ఎయిర్‌పోర్టులో ప్రతిపక్ష నేత మీద జరిగిన దాడి గురించి తమపై దుష్ప్రచారం చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు మండిపడ్డారు. జగన్‌పై ఆయన అభిమాని దాడిని రాష్ట్రప్రభుత్వానికి ముడిపెడుతున్నారని ఆయన దుయ్యబట్టారు. అమరావతిలో సోమవారం సీఎం చంద్రబాబు నీరు -ప్రగతిపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి జరుగుతుందనే ఎన్డీఏలో చేరామని, రాష్ట్రాభివృద్ధి జరగలేదు కాబట్టే బయటకు వచ్చామని చెప్పారు. అధికారం అంటే రాజకీయం, పరిపాలన రెండూ ముడిపడి వుంటాయని అన్నారు.

తాము కేంద్రంతో పొత్తు సాగించినంత కాలం రాష్ట్రంలో ఐటీ దాడులు లేవని.. విడిపోయి బయటకొచ్చాక మెరుపుదాడులు జరుగుతున్నాయని సీఎం చంద్రబాబు విమర్శించారు.

ప్రజల అభిప్రాయాల మేరకే ప్రభుత్వాలు పనిచేయాల్సి ఉందని వ్యాఖ్యానించారు. తన ప్రత్యర్థులను కట్టడి చేసేందుకు ప్రధాని మోడీ ప్రభుత్వ యంత్రాంగాన్ని వాడుకోవటం ధర్మ విరుద్ధమని సిఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. సీబీఐలో చోటు చేసుకున్న పరిణామాలు దేశ ప్రతిష్టకే మచ్చ తెచ్చాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం సహాయ నిరాకరణ, ప్రతి పక్షం అడ్డంకులు, కుట్రలను అధిగమిస్తున్నామని, మన స్వయంకృషితో అభివృద్ధి ఆగకుండా చూశామని ఆయన వివరించారు. వినూత్న ఆలోచనలతో సత్ఫలితాలు పొందుతున్నామన్నారు. నీరు-ప్రగతి, నరేగా కన్వర్జెన్స్ అందుకు ఉదాహరణ అని చెప్పారు. కేంద్రం, ప్రతిపక్షాలు ఒక్కటై తమ ప్రభుత్వంపై మూకుమ్మడి కుట్రలకు పాల్పడుతున్నాయని...అయినా రాష్ట్ర ప్రభుత్వం వాటిని ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు.

కర్నూలులో స్వైన్‌ఫ్లూ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

డిసెంబర్ 15 కల్లా తాత్కాలిక

# హైకోర్టు నిర్మించుకోండి

## సుప్రీంకోర్టుకు ఏపీ ప్రభుత్వం .. ఫోటోలు అడిగిన కేంద్రం



హైదరాబాద్: హైకోర్టు విభజనకు సుప్రీం కోర్టు సోమవారం సానుకూలత తెలిపింది. డిసెంబర్ 15వ తేదీ తర్వాత నోటిఫికేషన్ విడుదలకు ఉత్తర్వులు జారీ చేస్తామని అత్యున్నత న్యాయస్థానం తెలిపింది. అప్పటికల్లా అమరావతిలో తాత్కాలిక కోర్టు భవన నిర్మాణం పూర్తి అవుతుందని ఏపీ ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసింది.

ఏప్రిల్ నాటికి స్టాఫ్ క్వార్టర్స్, జడ్జిల నివాసాలు నిర్మిస్తామని ఆంధ్రప్రదేశ్ చెప్పింది. న్యాయాధికారుల విభజనపై ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల అయిందని ఏపీ తరఫు లాయర్ నారిమన్ వెల్లడించారు. అమరావతిలో తాత్కాలిక

తరువాయి 2లో..

భద్రత లేకుండానే

# పాదయాత్ర చేశారా?

- జగన్ నాటకం అందరికీ అర్థమైంది
- కేసును తప్పుదారి పట్టిస్తున్నారు
- హోంమంత్రి చినరాజప్ప ఆగ్రహం



రాజమండ్రి: జగన్ సహా వైసీపీ నేతలపై హోంమంత్రి చినరాజప్ప ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ నాటకాలు ఆపాలంటూ వ్యాఖ్యానించారు. జగన్‌పై జరిగిన దాడి ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం నిష్పక్షపాతంగా విచారణ చేస్తోందని చినరాజప్ప స్పష్టం చేశారు. ఈ సందర్భంగా హోంమంత్రి మీడియాతో మాట్లాడుతూ జగన్ ఆడుతున్న నాటకం అందరికీ అర్థమైందని అన్నారు. జగన్‌పై దాడి సీఐఎస్ఎఫ్ కంట్రోల్‌లో ఉన్న విశాఖ ఎయిర్ పోర్టులో జరిగిందని, నిందితుడు శ్రీనివాసరావు కూడా తాను జగన్ అభిమానినని చెప్పాడని అన్నారు.

తరువాయి 2లో..

# నీరా.. కన్నీరా? ఆలోచించుకోండి

- మీ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తాం
- ప్రజా దీవెన సభలో కేటీఆర్



మక్తల్: రాష్ట్ర ఆదాయం పెంచుకుని, పేదలకు పంచాలన్నదే తెరాస విధానమని మంత్రి కేటీఆర్ స్పష్టంచేశారు. మహబూబ్‌నగర్ జిల్లా మక్తల్‌లో నిర్వహించిన ప్రజా దీవెన సభలో ఆయన మాట్లాడుతూ.. మహాకూటమిపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మన తలరాతలు మనమే రాసుకునే ఎన్నికలివని, పాలమూరుకు నీరు రావాలా?.. కన్నీరు రావాలా? అనేది ప్రజలే నిర్ణయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ నేతృత్వంలోని మహాకూటమి అధికారంలోకి వస్తే సీఎం అభ్యర్థి ఎవరో ఎవరికీ తెలియదని, నెలకో సీల్డ్ కవర్ ముఖ్యమంత్రులు వస్తారని ఎద్దేవా చేశారు. తెరాస అధికారంలోకి వస్తే వృద్ధులు, వికలాంగులకు పింఛన్లు అందిస్తామని, నిరుద్యోగ

తరువాయి 2లో..

నిజాలు బయటపడతాయనే

# సీబీఐ డైరెక్టర్‌ను బదలీ చేశారు

## చౌకీదార్ దేశాన్ని దోచుకుంటున్నారు

## అర్థరాత్రి బదలీలు అన్యాయం

## కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ



ఉజ్జయిని: రఫేల్ ఒప్పందం గురించి సీబీఐ డైరెక్టర్ విచారణ చేయడం ప్రారంభించే సరికి ఆయన్ను తొలగించారని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ మరోసారి ఆరోపించారు. మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినిలో నిర్వహించిన ఎన్నికల బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

సీబీఐ డైరెక్టర్ రఫేల్ గురించి విచారణ ప్రారంభించారు. అందుకే భయపడిపోయి.. చౌకీదార్(మోదీ) సీబీఐ డైరెక్టర్‌ను అర్థరాత్రి 2గంటల సమయంలో పదవి నుంచి తొలగించారు. చౌకీదారు దేశాన్ని దోచుకుంటున్నట్లు ఇప్పుడు అందరికీ తెలుస్తోంది. కుంభమేళా నిర్వహణ విషయాల్లో అవినీతి జరుగుతోందని కొందరు నాతో చెప్పారు. సీబీఐ విచారణ వేయించాలని అనుకున్నారు. కానీ సీబీఐ విచారణ ఎలా చేస్తుంది? అర్థరాత్రి రెండు గంటల సమయంలో సీబీఐ డైరెక్టర్‌ను తొలగిస్తే ఇక ఇటువంటి కేసుల్లో విచారణ ఎలా చేస్తారు? అని రాహుల్‌గాంధీ ప్రశ్నించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శిప్రా నది పరిశుభ్రత గురించి ఆయన విమర్శలు చేశారు. నదిని శుభ్రం చేసేందుకు దాదాపు రూ.400కోట్లు ఖర్చు

తరువాయి 2లో..

# ప్లాన్ ప్రకారమే జగన్‌పై దాడి

- ముందే లేఖ రాశారు.. అనంతరం దాడి జరిపారు
- ఆపరేషన్ గరుడపై వ్యాఖ్యలు బయటపెట్టాలి
- ఏపీ పోలీసులపై నమ్మకం లేకుంటే పాదయాత్ర ఎలా చేశారు
- బీజేపీ శాసనసభపక్ష నేత విష్ణు కుమార్ రాజు



అమరావతి: ఒక ప్లాన్ ప్రకారమే జగన్‌పై దాడి జరిగిందని బీజేపీ శాసనసభపక్ష నేత విష్ణు కుమార్ రాజు ఆరోపించారు. ముందే లేఖ రాసి దాడి చేశారంటే.. దాని వెనుక ఎవరున్నారో తేల్చాలని అన్నారు.

ఏపీ పోలీసులపై నమ్మకం లేదన్న జగన్ వ్యాఖ్యలు సరికావని అన్నారు.

ఆపరేషన్ గరుడపై పోలీసులు వాస్తవాలు బయటపెట్టాలని ఈ వ్యవహారంలో శివాజీని పోలీసులు ఎందుకు విచారించడంలేదని ఆయన ప్రశ్నించారు.

ఆపరేషన్ గరుడ గురించి చెప్పిన శివాజీ ఏమైనా జ్యోతిష్కుడా? అని విష్ణుకుమార్ రాజు ప్రశ్నించారు.

దాడికి శివాజీయే ప్లాన్ చేశారేమో... అని అనుమానం కూడా వ్యక్తం చేశారు. ముందు శివాజీని పోలీసులు విచారించాలని అప్పుడే నిజానిజాలు బయటపడే అవకాశముండొచ్చని ఆయన డిమాండ్ చేశారు.




శాంతిభద్రతల పరిరక్షణకు

# కృషి చేస్తా

## నూతన డీసీపీగా రవీంద్రనాథ్ బాబు బాధ్యతల స్వీకరణ



విశాఖ క్రైం: విశాఖకు సంబంధించి తాను మొదటిసారి నూతనంగా బాధ్యతలు స్వీకరిస్తున్నట్లు డీసీపీ (లా అండ్ ఆర్డర్) రవీంద్రనాథ్ బాబు పేర్కొన్నారు. నగరంలో శాంతి భద్రతలను పరిరక్షిస్తానని అన్నారు. సోమవారం పోలీసు కమిషనరేట్‌లో ఉన్న డీసీపీ కార్యాలయంలో డీసీపీ ఫకీరప్ప నుండి రవీంద్రబాబు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం డీసీపీ రవీంద్రబాబు మాట్లాడుతూ నగరంలో ప్రస్తుత పరిస్థితులను అవగాహన చేసుకుని పై అధికారుల సూచనలు, సలహాలతో పాటు దిగువస్థాయి

తరువాయి 2లో..

# వెలమలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

వార్త 8వ పేజీలో..



# జనసేన పార్టీలో వంద మంది చేరిక



అనకాపల్లి : జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రజా సేవే ధ్యేయంగా నిష్పక్షరాజకీయాలకు యువత ఆకర్షితులై జనసేన పార్టీలో చేరుతున్నారని, అనకాపల్లి జనసేన పార్టీ నియోజకవర్గ నాయకుడు కొణతాల సీతారాం అన్నారు. మారేడుపూడి, జోగారావుపేట, తేగాడ, పేరంటాలపాలెం, తదితర గ్రామాలకు చెందిన వంద మంది యువతులు సీతారాం సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. వారందరికి పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా కొణతాల సీతారం మాట్లాడుతూ గ్రామాల్లో తెలుగుదేశంపార్టీ నాయకుల అరాచ పాలనకు పాల్పడితే సహించేది లేదని, ఆయన హెచ్చరించారు. ఈసందర్భంగా పలువురు మారేడుపూడికి చెందిన యువకులు తమ గ్రామంలో టీడీపీ కార్యకర్తలు, నాయకులు, జనసేన పార్టీ కార్యకర్తలపై జులం ప్రదర్శిస్తున్నారని, ఫిర్యాదు చేసారు. దీనిపై సీతారాం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. జనసేన కార్యకర్తలపై బెదిరింపులకు పాల్పడితే సహించేది లేదని, కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని, కార్యకర్తల సంక్షేమం కోసం, అర్ధరాత్రి అయినా, ఎంత కష్టమొచ్చినా, వారిపక్షాన నిలబడి, పోరాటానికి, సిద్ధంగా ఉన్నానని, అన్నారు. జనసేన నాయకుడు పవన్ కళ్యాణ్ ఎన్నికల మెనిఫోస్టోను ప్రజలలోకి తీసుకువెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం జాతీయ స్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీలలో ద్వితీయ బహుమతి సాదించిన, క్రీడాకారిని రాజనాల పూర్ణిమను ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కాండ్రేగుల సునీల్, సురభి హరీష్, గల్లా వినోద్, వాకాడ మదన్, దాడి పరదేశినాయుడు, దాడి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వాలి

## జనసేన నాయకులు సీతారాం



అనకాపల్లి : రానున్న ఎన్నికలలో ప్రజలు స్థానిక నాయకులకు ప్రాధాన్యత ను ఇవ్వాలని జనసేన నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం పిలుపునిచ్చారు. మండలంలోని దిబ్బపాలెం గ్రామంలో ఆదివారం రాత్రి జరిగిన జనసేన కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికే రెండు సార్లు స్థానికేతరుల చేతిలో అనకాపల్లి ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని స్థానికులను గెలుపించుకుంటే, నియోజవర్గ సమస్యలు పరిష్కారం అవుతాయని, అలాగే స్థానిక నాయకులకు కూడా, ప్రజలకు ఏదో మంచి పని చేయాలని, తపన ఉంటుందని, అదే స్థానికేతురులకైతే ఏదో పోటీ చేసాం మన పని అయిపోయిందని, పక్క నియోజకవర్గంలో పోటీ చేయడానికి ప్రయత్నిస్తారని, గత రెండుసార్లు జరిగిన ఎన్నికలలో ప్రజలు అదే పొరపాటు చేసారని, మరళా ఆ పొరపాటు రిపీట్ కాకుండా, ప్రజలు జాగ్రత్త పడాలని, ఆయన పిలుపునిచ్చారు. ఈ సారి మాత్రం పంచాయతీ ఎన్నికలు మొదలు పార్లమెంటు ఎన్నికల వరకు స్థానికులకే పట్టం కట్టాలని కోరారు. దిబ్బపాలెం గ్రామంతో తనకు విడదీయరాని అనుబంధం ఉందన్నారు. అందుకే ఆ గ్రామ ప్రజలు కోరిన వెంటనే సొంత నిధులతో కమ్యూనిటీ హాలు మరమ్మతులతో పాటు విస్తరణ చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే స్థానికుల కోరిక మేరకు హైస్కూల్ లో విద్యార్థులకు సైకిల్ స్టాండ్ కూడా నిర్మిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అలాగే కార్యకర్తల అభ్యర్ధన మేరకు గ్రామంలో చదువుతున్న నిరుపేద ముగ్గురు పేద విద్యార్థులకు తన సొంత నిధులతో సైకిళ్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అలాగే గ్రామంలో ఉన్న ఇతరత్రా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సురభి హరీష్, కాండ్రేగుల సునీల్.మారిశెట్టి శ్రీను, దాడి బుజ్జి, దాడి పరదేశినాయుడు, పాము పైడిరాజు, వెల్లంకి గోవిందు, గణేష్, మళ్ల రాజా తదితరులు పాల్గొన్నారు.

# *ఆరోగ్యకర దీపావళి .... మన లక్ష్యం: జె.సి వెంకటరమణారెడ్డి*

విజయనగరం: పర్యావరణరహిత, ఆరోగ్యకర దీపావళి జరుపుకోవాలని, రసాయనాలు లేని శబ్ధ రహిత బాణాసంచాలు మాత్రమే వినియోగాంచాలని సంయుక్త కలెక్టర్ కె.వి.రమణారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం కలక్టరేట్‌లో ఏ.పి.నేషనల్ గ్రీన్‌కార్ప్స్, పర్యావరణ రహిత ఆరోగ్యకర దీపావళిపై ముద్రించిన పోష్టర్లు, బుక్‌లెట్స్ ఆయన ఆవిష్కరించారు. దీనిపై విస్తృ ప్రచారం గ్రామాల్లో కల్పించాలన్నారు.

ప్రభుత్వ, ప్రేవేటు స్కూల్ విద్యార్ధులకు, ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. వాతావరణ సమతూల్యత కాపాడాలని, పొగవల్ల వచ్చే అనారోగ్యకర సమస్యలు, వినికిడి ప్రమాదాలు రాకుండా చూడాలని అన్నారు.

# అనధికార ప్లెక్సీల నిర్మూలనకు సహకరించండి

## : కమిషనర్ టి.వేణుగోపాల్

విజయనగరం : పట్టణంలో అనాధికార ప్లెక్సీల నిర్మూలనకు ప్రతీఒక్కరూ సహకరించాలని మున్సిపల్ కమిషనర్ టి.వేణుగోపాల్ విజ్ఞప్తి చేశారు.

సోమవారం ఈమేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. పట్టణంలో అనాధికార ప్లెక్సీలను నిషేధించి నప్పటికీ కొంతమంది ఏర్పాటు చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని , వారందరికీ పురపాలక సంఘం నుండి నోటీసులు పంపించడం జరిగిందన్నారు. ప్లెక్సీలను తొలగించడంతో పాటు భారీ జరిమానా విధిస్తామని తెలియజేశారు. అలాగే ప్లెక్సీలను కడుతున్న కార్మికులపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అనాధికార ప్లెక్సీలు వలన ట్రాఫిక్‌కు, పాదచారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని, రోడ్లు మరమ్మతులకు గురౌతున్నాయని తెలిపారు. అందువల్ల ప్రజలకు ఇబ్బందులు కలిగే విధంగా ప్లెక్సీలు, బ్యానర్లు, హోర్డింగ్‌లను ఏర్పాటు చేయకుండా కఠినంగా వ్యవహరిస్తామన్నారు.

మున్సిపాలిటీ అనుమతించిన పబ్లిసిటీ కంపెనీల 98 హోర్డింగ్స్‌పై మాత్రమే ప్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు.

# అవినీతిపై ఫిర్యాదు చేయండి : విజిలెన్సు పిలుపు

విజయనగరం : ప్రభుత్వ శాఖల్లో జరిగే అవినీతి, ప్రభుత్వ ఆదాయం ఎగవేత, ఆహార, చమురుకల్తీలు, ఖనిజసంపద అక్రమరవాణ, అర్హులకు అందకుండా ఇతరులకు పథకాలు ఇవ్వడం ఇవన్నీ అవినీతిలోకే వస్తాయని ..వాటిని నిరోధించేందుకు 1100 టోల్‌ఫ్రీ నెంబరుకు కాల్ చేయాలని ప్రాంతీయ నిఘా మరియు అమలు శాఖ విజిలెన్స్ అధికారి టి.హరికృష్ణ తెలిపారు. స్థానిక విజిలెన్స్ కార్యాలయంలో సోమవారం 'అవినీతి నిర్మూలించు-నవభారతాన్ని నిర్మించు' అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైతిక విలువలు కలిగి ఉండి అవినీతి నిర్మూలనలో తమ పాత్ర పోషించాలని కోరారు. కార్యక్రమానికి విజిలెన్స్ డిఎస్పీ భార్గవారావు అధ్యక్షత వహిస్తూ ప్రభుత్వశాఖల్లో జరిగే అవినీతిపై ఫిర్యాదు చేసే హక్కు అందరికీ ఉందని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన పనుల్లో నాణ్యతా లోపాలు, లంచగొండితనంపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.

విజిలెన్స్ వారోత్సవాల్లో భాగంగా జరిగిన ఈ కార్యక్రమంలో ఏ.డి. తమ్మినాయుడుఏ.డి. శంకరరావు టెక్కలి మైన్స్ అధికారి, క్యానిర్వాహక ఇంజినీర్లు పి.రంగారావు, శేఖర్‌రావు ఎం.వి.ఓ గోపికృష్ణ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్‌కు సత్కారం



అనకాపల్లి : పట్టణంలో రామచంద్ర హోటల్లో హలో గురు ప్రేమకోసం దర్శకుడు నక్కిన త్రినాధరావును ఘనంగా సత్కరించారు. తెలుగుదేశంపార్టీ నాయకులు మళ్ల సురేంద్ర ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ, విశాఖ రైతు సమాఖ్య అధ్యక్షులు దాడి రత్నాకర్ డాక్టర్ కెకెవిఎ నారాయణరావు, మళ్ల రాంబుజ్జి, హస్యనటుడు సత్యనారాయణ, ముప్పన బ్రదర్స్ అధినేత ప్రముఖ ఉపాధ్యాయులు కర్రి బెనర్జీ, ప్రముఖ వ్యాపారవేత్త సత్యందొర పాల్గొని, నక్కిన త్రినాధరావును సత్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అనకాపల్లి నుండి దర్శకుడిగా, రానిస్తున్న త్రినాధ్ మరిన్ని ఉత్తమ చిత్రాలకు దర్శకత్వం వహించి ప్రముఖ దర్శకునిగా ఎదగాలని ఆకాంక్షించారు. తమ సంపూర్ణ సహకారం భవిష్యత్‌లో అందజేయడం జరుగుతుందని, హామీ ఇచ్చారు. హిట్ వస్తే పొంగిపోకుండా ఫ్లాప్ వస్తే కుంగిపోకుండా, నిలదొక్కుకుని, పోటీ పడాలని, సూచించారు. మంచి భవిష్యత్ ఉన్న త్రినాధ్‌కు భగవంతుడు తగిన శక్తి ప్రసాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా త్రినాధ్‌ను ఘనంగా సత్కరించారు. దొర, పలక రవి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నీటి కోసం మున్సిపల్స్ కార్యాలయం ముట్టడి



విజయనగరం : త్రాగునీటి సరఫరా చేయాలని గతంలో ఎన్నిసార్లు కోరినా అధికారులు నుండి ఎటువంటి చర్యలు తీసుకోలేదు అని పాలకవర్గం మరియు అధికారులు ఇప్పటికైనా స్పందించి త్రాగునీటి సమస్యను తీర్చకపోతే సమస్యను ఉధృతం చేస్తామని వైయస్సా పార్టీ నాయకులు అవనాపు విక్రమ్, అవనాపు విజయ్‌లు అధికారులను హెచ్చరించారు. పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్రమైన నీటి సమస్యపై మహిళలతో కలిసి వై.యస్.ఆర్.కాంగ్రెస్‌పార్టీ సోమవారం మున్సిపల్ కార్యాలయం ముట్టడించారుఅనంతరం అధికారులకు వినతి పత్రం సమర్పించారు.

ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీనాయకులు పిళ్ళా విజయకుమార్, కాళ్ళ గౌరీశంకర్, వైయస్సార్సీపీ కౌన్సిలర్లు గాడు అప్పారావు, పిల్లా పద్మ, గంటా చినతల్లి, పిలకాదేవి మరియు మాజీ కౌన్సిలర్లు పిన్నింటి చంద్రమౌళి,పొట్నూరు వెంకటి, మంచాల శివాని, దుక్క లక్ష్మి, వైయస్‌ఆర్ సీపి నాయకులు ముళ్ల త్రినాధ్, పిలకా శ్రీను, పిల్లా రామకృష్ణ, గంటా సూర్యారావు, కాళ్ల మురళి, ప్రసాదు ప్రభు, సుంకరి నారాయణరావు, పొట్నూరు వెంకటరాజు, రెడ్డి రామ్ము, అలుగోలు ఈశ్వరరావు, అలుగోలు నాగరాజు, రౌతు చంటి, సంకురుబోతు నగేష్, మద్దిల గురునాధ్, కాళ్ళ జగదీష్, పడగల శ్రీను, పళ్ల నారాయణరావు, ముని లక్ష్మణరావు, మద్దిల ఈశ్వరరావు,గొర్లి సురేష్, పోలుబోతు గోపాలరావు మరియు నాయకులు , కార్యకర్తలు , పట్టణ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉచిత నేత్ర వైద్య శిబిరం



విశాఖపట్నం : వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త మన వీఎం సత్యనారాయణ గారి ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం 9 గంటల నుండి ఇందిర నగర్:1 బర్మకాంప్ వద్ద ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్య కరమానికి ముఖ్య అతిధిగా ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు 37 వ వార్డు అధ్యక్షుడు బొడ్డేటి.నాగు, విశాఖ సిటీ జనరల్ సెక్రెటరీ బొడ్డేటి. అనురాధ,

మహిళ ప్రెసిడెంట్ పద్మ, గోపి,పి.అప్పారావు, వి.అప్పారావు, సాయి, సాగర్, మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మొదటి పేజీ తరువాయి

# భద్రత లేకుండానే పాదయాత్ర చేశారా?

కేసును తప్పుదారి పట్టించేందుకు వైసీపీ నేతలు కేంద్రహోంమంత్రి వద్దకు వెళ్లారని, అసలు ఈ కేసుపై తాము సీరియస్‌గా ఉన్నామని చినరాజప్ప స్పష్టం చేశారు. పిర్యాదు తీసుకోడానికి వెళ్లిన పోలీసులను జగన్ తిప్పిపంపించారని, ఇప్పుడు రాజ్‌నాథ్ దగ్గరకు వెళ్లడం సరికాదని ఆయన అన్నారు. ఇప్పటికైనా జగన్ పిర్యాదు చేయాలని హోంమంత్రి సూచించారు. రాష్ట్ర పోలీసులపై నమ్మకం లేని వ్యక్తి మూడువేల కిలోమీటర్లు ఎలా నడిచారని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర పోలీసుల భద్రత లేకుండా పాదయాత్ర చేశారా? అని చినరాజప్ప నిలదీశారు. జగన్‌కు దమ్ముంటే పిర్యాదు చేయాలని సవాల్ చేశారు.

# డిసెంబర్ 15 కల్లా తాత్కాలిక హైకోర్టు నిర్మించుకోండి

హైకోర్టు భవనాల నిర్మాణం పూర్తయ్యాక హైకోర్టు విభజనకు నోటిఫికేషన్ విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు సోమవారం ఆదేశాలు జారీ చేసింది. ఏపీలో హైకోర్టు భవనాల నిర్మాణం పూర్తయ్యే వరకు హైకోర్టును ఎందుకు విభజించకూడదని కేంద్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ పైన సుప్రీం కోర్టు విచారణ చేపట్టింది. ఇందులో భాగంగా రెండు రోజుల క్రితమే ఏపీ ప్రభుత్వం అఫిడవిట్ కోర్టుకు సమర్పించింది.

హైకోర్టు తాత్కాలిక భవనాల నిర్మాణం డిసెంబర్ 15వ తేదీలోగా పూర్తవుతుందని తెలిపింది. కాబట్టి ఆ తర్వాత నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరింది. దీనిపై స్పందించిన కేంద్ర ప్రభుత్వ లాయర్ వేణుగోపాల్ ఏపీ ప్రభుత్వం అంత స్పష్టంగా చెబుతున్నందున భవన నిర్మాణాలకు సంబంధించిన ఫోటోలను కోర్టుకు అందించాలని కోరారు.

# నీరా.. కన్నీరా? ఆలోచించుకోండి

యువతకు రూ.3016 నిరుద్యోగ భృతి చెల్లిస్తామని హామీ ఇచ్చారు. రైతును రాజు చేయాలనే ఉద్దేశంతోనే రైతు బంధు పథకం తెచ్చామని మంత్రి వివరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అందరికన్నా ఎక్కువగా నష్టపోయింది పాలమూరు జిల్లాయేనన్నారు. తెరాస అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలోనే జిల్లాలో వివిధ పథకాల కింద 9లక్షల ఎకరాలకు నీరందిస్తున్నట్టు చెప్పారు. పాలమూరుకు వలసలు వాపస్ వస్తున్నాయని వ్యాఖ్యానించారు. పాలమూరు మీ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు ఎత్తిపోతల పథకం ప్రారంభించడం వల్ల పాలమూరు పచ్చబడుతుంటే చూడలేక పులులు, సింహాలకు ప్రమాదం వస్తుందని కాంగ్రెస్ నేతలు కేసులు వేశారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నేతలు ప్రగతి నిరోధకులుగా మారారన్నారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుపై కోర్టులో కేసులు వేసి పాలమూరు రైతుల నోట్లో మట్టి కొట్టారని మండిపడ్డారు.

***ఏగట్టున ఉంటారో తేల్చుకోండి***

మక్తల్ ప్రజలు ఏ గట్టునుంటారో తేల్చుకోవాలని సూచించారు. ఏ పార్టీ ఏ గట్టున ఉన్నాయో ప్రజలు బేరీజు వేసుకోవాలని కోరారు.

ఆ గట్టునేమో కరెంటు అడిగితే కాల్చిచంపిన ప్రతిపక్షాలు ఉన్నాయని.. ఈ గట్టున 24గంటలు ఉచిత విద్యుత్ అందించిన తెరాస ఉందని చెప్పారు. వ్యవసాయం దండుగ అని ప్రతిపక్షాలు అంటే.. వ్యవసాయం పండుగ అని కేసీఆర్ అన్నారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ఏ గట్టున ఉంటారో ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో గెలిచేదెవరో, సీఎం అయ్యేదెవరో అందరికీ తెలుసన్నారు. గెలిచేది తెరాస.. సీఎం అయ్యేది కేసీఆర్ అన్న మాట తెలంగాణలో చిన్న పిల్లవాడినడిగినా చెబుతారని అన్నారు. మహాకూటమికి ఓటేస్తే తెదేపాకు వేసినట్టేనన్నారు. కూటమి అధికారంలోకి వస్తే పాలమూరులో ప్రాజెక్టులు ఆగిపోతాయన్నారు. పాలమూరు ప్రజల ప్రయోజనాల కోసం ఆ దేవుడితోనైనా కొట్లాడతామని అన్నారు.

# నిజాలు బయటపడతాయనే సీబీఐ డైరెక్టర్‌ను బదలీ చేశారు

చేశారు. కానీ నదిలో నీటిని ఒకసారి చూడండి. ఎవరైనా మంత్రి ఆ నీటిని తాగితే.. కచ్చితంగా అతను అపస్మారక స్థితిలోకి చేరుకుంటారు అని ఆయన విమర్శలు చేశారు. రాహుల్ రెండు రోజుల పాటు మధ్యప్రదేశ్‌లో పర్యటించనున్నారు.

పర్యటనలో భాగంగా ఉజ్జయిని చేరుకున్న ఆయన మహాకాళేశ్వర్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాహుల్ ఈ ఆలయానికి రావడం ఇది రెండోసారి. 2010లో ఆయన ఈ ఆలయాన్ని తొలిసారి దర్శించుకున్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తా

సిబ్బందిని సమన్వయం చేసుకుని శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ఆయన తెలియజేశారు. తమ స్వగ్రామం కడప జిల్లా అని, తాను ఉత్తరాంధ్ర జిల్లాలలో విజయనగరం జిల్లాలో గ్రేహౌండ్స్ ఎస్పీగా, వరంగల్ డీఎస్పీగా, గుంటూరు ఓఎస్డీగా పని చేసిన అనుభవం ఉందని తెలియజేశారు. ఇంతకాలం నగరంలో సేవలందించిన డీసీపీ ఫకీరప్పను కర్నూలు ఎస్పీగా బదలీ చేశారు.

# అవినీతి రహిత సంస్థగా ఆర్ఐఎన్ఎల్‌ను తీర్చిదిద్దుదాం

## - సంస్థ సి.యం.డి పి.కె.రథ్



గాజువాక: అవినీతి రహిత సంస్థగా రాష్ట్రీయ ఇస్పాత్ నిగాం లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్) విశాఖఉక్కు కర్మాగారాన్ని పారదర్శకతతో ముందుకు తీసుకెళ్ళేందుకు అధికారులు, ఉద్యోగులు కృషి చేయాలని ఆర్ఐఎన్ఎల్ విశాఖ ఉక్కు కర్మాగార సంస్థ సి.యం.డి పి.కె.రథ్ పిలుపు నిచ్చారు. సోమవారం విశాఖ ఉక్కులో విజిలెన్స్ అవేర్‌నెస్ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా "జాతీయ సమగ్రత"పై ఉక్కు డైరెక్టర్స్, అధికారులు, ఉద్యోగులతో సి.యం.డి రథ్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా రథ్ మాట్లాడుతూ అవినీతి లేని భారతావనిని నిర్మిద్దామన్నారు. పారదర్శకతతో సంస్థను ముందుకు తీసుకెళ్ళేందుకు ఉక్కుడైరెక్టర్స్, ఉన్నతాధికారులు, ఉద్యోగులు సమిష్టి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉక్కు డైరెక్టర్స్ పి.రాయ్‌చౌదరి, కిశోర్‌చంద్రదాస్, వి.వి.వేణుగోపాలరావు, ఎస్.కె.శ్రీవాత్సవ, ఎస్.కె.మిశ్రా, సునీల్‌గుప్తా, కె.యం.పద్మనాభన్, ఉక్కు విజిలెన్స్ అధికారి పి.జె.విజయాకర్ తదితరులు పాల్గొన్నారు.


**GREATER VISAKHAPATNAM SMART CITY CORPORATION LIMITED, VISAKHAPATNAM (GVSSCL)**

Notification No.Rc.No.01-/2018/GVSCCL/KMP, Dt:23-10-2017

Online applications are invited for the following Key Managerial post and other posts in Greater Visakhapatnam Smart City Corporation Limited.

| Designation | No.of Posts | Qualification | Experience |
|---|---|---|---|
| Company Secretary | 1 | CS | 3-5 Years Experience of dealing with legal matters of the company and good knowledge on Companies Act 2013 |
| Accounts Assistant | 1 | MBA/CA (Inter)/M.Com | Minimum 3 years experience of book keeping, payable management and BRS and knowledge on Companies Act 2013 |
| Office Assistant | 1 | Any Degree | Upto 2 years experience of office administration |

Application along with CV and Supporting documents and expected salary should be sent to visakhapatnamsmartcity@gmail.com. This notification is available in www.gvmc.gov.in. The last date receipt of applications: 09-11-2018

For more details contact:
Mob No.7286809111, 7286809333

S/d
Managing Director & CEO
GVSCCL

# సిఆర్‌పిఎఫ్ ఆధ్వర్యాన బాలల దినోత్సవ వారోత్సవాలు




విశాఖపట్నం: చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జాతీయ కార్యవర్గం సూచన మేరకు నవంబర్ ఆరు నుండి 14వ తేదీ వరకు విశాఖ జిల్లాలో బాలల దినోత్సవ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొండు సీతారాం, ఫోరం జిల్లా అధ్యక్షుడు పి. సత్యకుమార్ తెలిపారు. సోమవారం ఎంవిపి కాలనీలో నిర్వహింపబడిన సిఆర్‌పిఎఫ్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న సీతారాం మాట్లాడుతూ మురికివాడల పేదవిద్యార్థులు, వీధిబాలల హోమ్‌లు, ప్రభుత్వ జిల్లా పరిషత్, మునిసిపల్ పాఠశాలలు, దివ్యాంగ పాఠశాలల్లో వ్యాసరచన పోటీలు, బాలల హక్కులు, చట్టాలపై అవగాహన, పౌష్టికాహార పదార్థాల పంపిణీతో పాటు బాలలకుపయుక్తమైన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. ఫోరం జిల్లా అధ్యక్షుడు పి. సత్యకుమార్ మాట్లాడుతూ బాలల హక్కుల సంరక్షణకు అనేక చట్టాలను అనుసరించి వాటి సమస్య నివారణకు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతున్నదని తెలిపారు. సమావేశంలో ఫోరం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శకుంతల, జిల్లా ఉపాధ్యక్షుడు తిర్లంగి హరి, ప్రధాన కార్యదర్శి జివి కుమార్, జోన్-1 అధ్యక్షుడు బొడ్డేపల్లి సురేష్, సభ్యులు కె. ఎల్లయ్య, వి. హేమసుందర్, వి. మురళీ కృష్ణ, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

**గీతం వేధికగా అఖిలభారత అంతర్ విశ్వవిద్యాలయ**

# టేబుల్ టెన్నిస్ పోటీలు

సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేధికగా ఈ ఏడాది డిసెంబర్ 6 నుంచి 8 వ తేదీ వరుకు అఖిల భారత స్థాయి అంతర్ విశ్వవిద్యాలయాల టేబుల్ టెన్నిస్ (పురుషల) పోటీలు నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయం స్పోర్ట్ బోర్డు కార్యదర్శి కె.రామకృష్ణారావు తెలిపారు. వీటికి ముందుగా దక్షిణ భారత దేశంలోని అంతర్ విశ్వవిద్యాలయాలకు దక్షిణ మండల టెబుల్ టెన్నిస్ (పురుషుల) పోటీలను డిసెంబర్ 3 నుంచి 5 వ తేదీ వరకు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ పోటీలకు మొత్తం 77 విశ్వవిద్యాలయాల నుంచి టేబుల్ టెన్నిస్ జట్లు పాల్గొనున్నాయని ఆయన తెలిపారు.

# అవినీతిరహితపాలన లక్ష్యంగా విజిలెన్స్ వారోత్సవాలు

- అదనపు కమిషనర్ (జనరల్) జి.వి.వి.యస్ మూర్తి

విశాఖపట్నం : అవినీతిరహిత పాలన లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అదనపు కమిషనర్ (జనరల్) జి.వి.వి.యస్ మూర్తి పిలుపునిచ్చారు. జివియంసి కాన్ఫరెన్స్ హాలులో సోమవారం విజిలెన్స్ వారోత్సవాల సందర్భంగా ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. అక్టోబరు 29 నుండి నవంబరు 3 వరకు విజిలెన్స్ వారోత్సవాలు నిర్వహిస్తారని తెలిపారు. ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు కార్యక్రమాలలో పాల్గోని లంచం ఇవ్వడం, పుచ్చుకోవడంతోబాటు, సమస్యలు ఆలస్యంగా పరిష్కరించడం కూడా నేరమేనని పేర్కోన్నారు. విజిలెన్స్, డిసిప్లీనరీ కేసులు పెండింగ్ లేకుండా పరిష్కరించాలని సూచించారు.

కార్యక్రమంలో డిసిఆర్ సోమన్నారాయణ, సి-సెక్షన్ సూపరింటెండెంట్ నరశింహారావు, వివిధ విభాగాలకు చెందిన పర్యవేక్షకులు తదితరులు పాల్గోన్నారు.

# రోడ్డు పనులు చేపట్టడంతో రైతుల్లో ఆనందం

రావికమతం : గజాలకట్టు నుంచి శెట్టివారి కళ్లాల వరకూ 500 మీటర్ల పొడవున సిసి రోడ్డు పనులు చేపట్టడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. శెట్టివారి కళ్లాలకు రహదారి లేక ఎంతో కాలంగా స్థానికులు రాకపోకలకు ఇబ్బంది పడేవారు. ఈ సమస్యను ఎంపిపి దంగేటి రామకృష్ణ, టీడీపీ మండల అధ్యక్షులు కొండనాయుడు దృష్టికి తీసుకెళ్లడంతో వారు ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజుకి చెప్పి సిసి రోడ్డు నిర్మాణానికి రూ.40 లక్షలు మంజూరు చేయించారు. దీంతో రోడ్డు నిర్మాణంతో రైతులు సుమారు ఎకరాల్లో సుమారు 500 ఎకరాల్లో పండించిన చెరకు, వరి పంటలను సునాయాసంగా ఇళ్లకు చేర్చుకునేందుకు వీలు ఉంటుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## జగన్ కోలుకోవాలని ప్రత్యేక పూజలు

నాతవరం : విశాఖ ఎయిర్‌పోర్టులో జరిగిన హత్యాయత్నంలో గాయపడిన వైసిపి అధినేత వైయస్.జగన్మోహనరెడ్డి వెంటనే కోలుకోవాలని వైసిపి జిల్లా వైద్య విభాగం అధ్యక్షుడు, నర్సీపట్నం నియోజకవర్గ నాయకులు డాక్టర్ పి.లక్ష్మికాంత్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం చమ్మచింత గ్రామంలోని శివాలయంలో జగన్ యువసేన అధ్యక్షుడు వై.సందీప్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మికాంత్ మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉండే ప్రజానాయకుడు జగన్‌పై ఇలాంటి దాడి జరగడం వెనుక పెద్ద కుట్ర ఉందన్నారు. జగన్‌కు వస్తున్న ప్రజాధారణను చూసి ఓర్వలేక అధికార పార్టీ నేతలు హత్యాయత్నంకు పూనుకున్నారన్నారు. జగన్ యువసేన అధ్యక్షుడు సందీప్ మాట్లాడుతూ జగన్‌పై టీడీపీ నాయకులు పక్కా ప్రణాళికతో ఎయిర్‌పోర్టు వేదికగా హత్యయత్నానికి వ్యూహరచన చేశారన్నారు. దీనికి కర్త, కర్మ, క్రియ అంతా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబేనన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కన్వీనర్ వై.అమ్మన్న, నానాజీ, దివాణం, చంటి, అయ్యప్ప తదితరులు పాల్గన్నారు.

## పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణలో

# స్వచ్ఛత ప్రతిబింబించాలి

- ■ రెండవ జోన్ 14, 11 వార్డులలో క్షేత్రపర్యటన
- ■ డ్రైయిన్లలో చెత్త లేకుండా తొలగించండి
- ■ అమృత్ పథకం అమలుకు చొరవచూపండి
- ■ జివిఎంసి కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం: పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణలో స్వచ్ఛత ప్రతిబింబించేలా చూడాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కోన్నారు. క్షేత్ర పర్యటన సందర్భంగా రెండవ జోన్‌కు చెందిన 14వ వార్డు, 11వ వార్డులలో పర్యటించి పలు సూచనలు చేశారు. తోలుత 14వ వార్డు కార్యాలయాన్ని సందర్శించి హాజరు పట్టీని పరిశిలించారు. అనంతరం వార్డు పర్యటన సందర్భంగా మైక్రో పోకేట్స్ ననుసరించి పారిశుధ్యం నిర్వహించాలని సూచించారు. రహదారుల పరిశుభ్రత, కాలువలలో పూడిక లేకుండా చూడాలని , ఓపెన్ పోగులు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా డోర్-టు-డోర్ చెత్త విభజన, సేకరణ, సిబ్బంది వచ్చే సమయం, చెత్త సేకరణ వాహనం వచ్చే సమయాలను ప్రజలకు తెలియజెప్పాలని పేర్కోన్నారు.యుజిడి సక్రమంగా లేకపోవడం వలన రహదారిపై ప్రవహించి ఇబ్బంది పడుతున్నట్లు స్ధానికులు తెలిపారు. అదేవిధంగా అన్ని గృహాలను యుజిడి పైపులైనుకు అనుసంధానించాలని ఆదేశించారు.

అమృత్ పథకం క్రింద వేస్తున్న త్రాగునీటి పైపులైన్లు త్రవ్వినపుడు ప్రస్తుతం ఉన్న త్రాగునీటి కనెక్షన్లు దెబ్బతినడం వలన నీటిసరఫరాకు అంతరాయం కలుగుతోందని స్ధానికులు తెలుపగా యస్.ఇ వినయ్‌కుమార్, ఇ.ఇ మహేష్‌లకు కోళాయి కనెక్షన్లు దెబ్బతినకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

పర్యటనలో రెండవ జోనల్ కమిషనర్ పి.నల్లనయ్య, ఇ.ఇ వెంకటి, మహేష్, శానిటరీ సూపర్‌వైజర్ మణి, ఏసిపి నాయుడు, ఏసిఆర్ లక్ష్మి, డి.ఇ శ్రీనివాస్, ఏ.ఇలు శ్రీధర్, నాయుడు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నాయుడు, కిశోర్ తదితరులు పాల్గోన్నారు.



# నవంబరు 2 శుక్రవారం టౌన్‌ప్లానింగ్ ఓపెన్ ఫోరం

- ఏసిపి రాజేశ్వరరావు

విశాఖపట్నం : జివియంసి ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాలులో ప్రతి శుక్రవారం టౌన్‌ప్లానింగ్ ఓపెన్ ఫోరం నిర్వహించబడునని ఏసిపి రాజేశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కోన్నారు. మున్సిపల్ పరిపాలన మరియు అర్బన్ డెవలప్‌మెంట్ ఉత్తర్వుల ననుసరించి టౌన్‌ప్లానింగ్ అధికారులు, లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్స్, బిల్డర్స్ మరియు సాధారణ ప్రజలు హాజరగుచున్నారు.

సెప్టెంబరు 28 నుండి ప్రతి శుక్రవారం నిర్వహించే ఐదు ఒపెన్ ఫోరం సమావేశాలందు 63 సమస్యలు పరిష్కరించినట్లు పేర్కోన్నారు. ఇంకను 43 సమస్యలు పరిష్కరించవలసి ఉన్నది. ఏపిడిపియంయస్ (ఆన్‌లైన్ బిల్డింగ్ అప్లికేషన్) ద్వారా గృహనిర్మాణము, మల్టీఫ్లెక్స్‌లు, హైరైజ్ బిల్డింగ్ నిర్మాణం చేయు యజమానులు, సదరు నిర్మాణములకు ప్లాను తయారు చేయు మరియు ఆన్‌లైన్ బిల్డింగ్ అప్రూవల్ కొరకు దరఖాస్తు చేయు సమయమున (లాగిన్) నందు ఎదుర్కోనే సమస్యలు సంబంధిత అధికారుల దృష్టికి తెచ్చిన సత్వర పరిష్కార మార్గమును అప్పటికప్పుడు తెలియజేయుట జరుగుచున్నది.

కావున లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్లు, బిల్డర్స్, భవన నిర్మాణ యజమానులు మరియు సాధారణ ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవలసినదిగా తెలియజేయడమైనది.

# గిరిజనులకు భూపట్టాలు ఇవ్వాలి

నర్సీపట్నం : కోటవురట్ల, రోలుగుంట మండలాల్లో గిరిజనుల పేరిట గతంలో సర్వే చేయించి పట్టాలను ఇప్పించాలని కోరుతూ సిపిఐ ఆద్వర్యంలో వద్ద ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గురుబాబు, జిల్లా సమితి సభ్యులు శివలంక కొండలరావు మాట్లాడుతూ నర్సీపట్నం ఫారెస్ట్ డివిజన్‌లో అటవీ హక్కుల చట్ట ప్రకారం రోలుగుంట మండలం అడ్డసారం, లోసింగి, కోటవురట్ల మండలం అల్లుమియ్యపాలెం, తడపర్తి, బికెపల్లి తదితర గ్రామాల్లో అటవీభూములు గిరిజనులు సాగు చేసుకున్న భూములకు సర్వే చేసి పట్టాలు తయారు చేసి పట్టాలు ఇవ్వాలన్నారు. గతంలో తమకు తెలియకుండా బినామీ దారులకు ఫారెస్ట్ డిపార్టుమెంట్ వారి మాట్లాడి పట్టాలు ఇప్పిస్తామని తెలియజేశారన్నారు.



ఏఒకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కోటవురట్ల, రోలుగుంట మండలంలో ఉన్న గిరిజనులకు పట్టాలు ఇవ్వాలని కోరారు. ఆర్డీవో కార్యాలయ ఏఒకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గోలకొండ నూకినాయుడు, గిరిజనులు పాల్గొన్నారు.

**నమ్మి అప్పలస్వామి కుటుంబానికి**

# చంద్రన్నభీమా తక్షణసాయం అందజేత



సింహాచలం : 72 వ వార్డ్ పరిధి సింహాచలం ఘాట్ రోడ్ ప్రాంతానికి చెందిన నమ్మి అప్పలస్వామి (53)గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతిచెందగా మృతుని భార్య పూర్ణ కి చంద్రన్న భీమా పథకం తక్షణ సాయం క్రింద 5 వేల రూపాయలను టీడీపీ 72 వార్డ్ అధ్యక్షుడు జన్మభూమికమిటీ సభ్యుడు పిసిని వరహానరసింహం మరియు కో ఆర్డినేటర్ అరుణ అందజేశారు మిగతా సొమ్ము 25,000 /రూపాయలు మృతుని భార్య అకౌంట్ కి నేరుగా చెల్లిస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో సేవామిత్ర సభ్యురాలు కె .లక్ష్మి జన్మభూమి కమిటీ సభ్యులు నరవల అప్పారావు, ఎం కె గోపాల్, లొడగల లక్ష్మి ,రాజనాల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు

# చెత్త బట్టలు సిద్ధం

గొలుగొండ : చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలకు చెత్త చేరడానికి ఇంటింటికీ రెండు చెత్త బట్టలు పంపిణీ చర్యలు చేపడుతున్నామని ఈఒపిఆర్‌డి త్రిమూర్తులు తెలిపారు. మండలంలో 18,230 చెత్త బుట్టలు ప్రజలకు పంపిణీ చేసేందుకు మండల పరిషత్ కార్యాలయానికి ఆదివారం రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12 గ్రామ పంచాయతీల్లో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు నిర్మాణాలు పూర్తి చేసిన గ్రామాల్లో బుట్టలు పంపిణీకి సిద్ధం చేశామన్నారు. అలాగే ఒక్కో ఇంటికీ తడి, పొడి చెత్తను సేకరించేందుకు రెండు బట్టలు చొప్పున పంపిణీకి చర్యలు చేపడుతున్నామన్నారు.

## పంచరాత్రుల ఉత్సవాలకు

# భారీ ఏర్పాట్లు

యలమంచిలి రూరల్ : యలమంచిలి పట్టణంలో పంచరాత్రుల మహోత్సవాల నిర్వహణకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. దీపావళి నుంచి నాగులచవితి వరకూ జరిగే ఉత్సవాలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని ఉత్సవ కమిటీ చైర్మన్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఆడారి ఆనంద్‌కుమార్ తెలిపారు.

తులసీనగర్, పాతవీధుల్లో ప్రజలు ఇప్పటికే ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానమే

**రక్తదాతల జ్ఞాపకార్థం పోస్టర్ విడుదల**



విశాఖపట్నం : జాతీయ స్వచ్ఛంద రక్తదాన మాసోత్సవంలో భాగంగా రక్తదాతల జ్ఞాపకార్థం బుధవారం ఉదయం జిల్లా కేంద్ర ప్రభుత్వ రక్తదాన నిధిలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు గాంధీ బ్లడ్ డోనర్స్ క్లబ్ అధ్యక్షుడు అబ్దుల్ రవూఫ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పై సంఘం వారు కరపత్రాన్ని విడుదలచేశారు. వీటిని జిల్లా ఆసుపత్రుల సంఘం చైర్మన్ డాక్టర్ విఎస్ ప్రసాద్ విడుదల చేశారు. విడుదల చేసిన వారిలో ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కార్యదర్శి కె. దయానంద్, సామాజిక కార్యకర్త ప్రభాకర్, క్లబ్ అధ్యక్షుడు అబ్దుల్ రవూఫ్, తదితరులు పాల్గొన్నారు. ఈ శిబిరానికి మరిన్ని సంస్థలు సహాయ సహకారాలందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## నవంబరు 5న కళ్యాణమండపమునకు బహిరంగ వేలం

**రెండవ జోనల్ కమిషనర్ పి.నల్లనయ్య**

విశాఖపట్నం: మహా విశాఖపట్నం నగరపాలకసంస్థకు చెందిన జోన్-2 పరిధిలోగల దోండపర్తి కళ్యాణమండపము తే.05.11.2018 దిన ఉదయం 11-00 గంటలకు జోన్-2 కార్యాలయం, ఆశీలుమెట్ట విశాఖపట్నం వద్ద బహిరంగ వేలం నిర్వహించబడునని తెలియజేయడమైనది. ఆసక్తి ఉన్న పాటదారులు బహిరంగ వేలం పాటలో పాల్గోనవలసినదిగా రెండవ జోనల్ కమిషనర్ పి.నల్లనయ్య ఒక ప్రకటనలో కోరారు.

# డయల్ యువర్ కమిషనర్‌కు 16 ఫిర్యాదులు

విశాఖపట్నం, అక్టోబరు 29 :- జి.వి.యం.సి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ (నెంబరు 1800-4250-0009) కార్యక్రమానికి 16 ఫిర్యాదులు అందాయి. ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వై మంగపతిరావు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి హాజరై పలువురి నుండి వచ్చిన ఫోన్ కాల్స్‌కు సమాధానం చెప్పారు. ఇందులో ఒకటవ జోన్‌కు సంబంధించి రెండు, రెండవ జోన్‌కు సంబంధించి ఆరు, మూడవ జోన్‌కు సంబంధించి రెండు, నాలుగవ జోన్‌కు సంబంధించి రెండు, ఆరవజోన్‌కు సంబంధించి నాలుగు ఫిర్యాదులు అందాయి. సంబంధిత అధికారులు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి మూడురోజులులోగా నివేదిక సమర్పించాలని కోరారు.

# జివిఎంసి గ్రీవెన్సుకు 130 పిర్యాదులు

విశాఖపట్నం : జివిఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్సుడేలో మొత్తం 130 ఫిర్యాదులు అందాయి. జివియంసి అదనపు కమిషనర్ (జనరల్) జివివియస్ మూర్తి ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తూ వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అందిన మొత్తం 130 పిర్యాదులలో ప్రధాన కార్యాలయానికి సంబంధించి 23 ఫిర్యాదులు అందాయి.

ఒకటవ జోన్ కు సంబంధించి 17, నాలుగవ జోన్‌కు సంబంధించి 7, ఐదవ జోన్‌కు సంబంధించి 74, ఆరవ జోన్‌కు సంబంధించి 8, అనకాపల్లి జోన్‌కు సంబంధించి ఒకటి ఫిర్యాదులందాయి. వీటిలో టౌన్‌ప్లానింగ్ విభాగంకు సంబంధించి 29, ప్రజారోగ్యవిభాగానికి సంబంధించి 9, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 60, అదనపు కమిషనర్ (జనరల్)/ సి సెక్షన్ విభాగానికి సంబంధించి ఒకటి, యుసిడి విభాగానికి సంబంధించి 10, హార్టికల్చర్ విభాగానికి సంబంధించి ఒకటి, డిప్యూటి కమిషనర్ రెవిన్యూ విభాగంకు 15, ఇతరులకు సంబంధించి 5 పిర్యాదులు అందాయి.

## ఉపకార వేతనాలకు దరఖాస్తుల స్వీకరణ

రోలుగుంట : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 5 నుంచి 10వ తరగతి విద్యార్థులు ఈ నెల 31వ తేదీలోగా ఉపకార వేతనాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎంఇఒ కిరణ్మయి తెలిపారు. సోమవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బిసి దివ్యాంగులకు ప్రభుత్వం ఉపకార వేతనాలు అందిస్తుందన్నారు. 5 నుంచి 8వ తరగతి వరకు రూ.750, 9, 10 తరగతులకు రూ.1500 చొప్పున అందిస్తున్నారని చెప్పారు. ఈ మేరకు అర్హులైన వారు జ్ఞానభూమి వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు.

# బస్‌షెల్టర్ల నిర్మాణానికి నిధులు

కొయ్యూరు : మంప, రేవళ్లు గ్రామలో బస్ షెల్టర్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే నిధుల నుంచి రూ.10లక్షలు కేటాయించినట్లు ఎంపిటిసి బి.శివరామరాజు తెలిపారు. మంపలో మూడు దశాబ్ధాల క్రితం నిర్మించిన బస్‌షెల్టర్ శిధిలాస్థితికి చేరిందని, దాని స్థానంలో కొత్తది నిర్మిస్తున్నట్లు చెప్పారు. అలాగే రేవళ్లలో బస్‌షెల్టర్ లేక ఇబ్బందులు పడుతున్నట్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి నిధులు మంజూరు చేశారన్నారు. ఎమ్మెల్యే ఈశ్వరికి ఎంపిటిసి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# విజయభాను

## సంపాదకీయం

## పర్యావరణ పరిరక్షణకు పటాకుల నిషేధం

ఆధునిక కాలంలో పర్యావరణ పరిరక్షణ ప్రధానాంశంగా ముందుకు వచ్చిందనేది పటాకు లు కాల్చడంపై సుప్రీంకోర్టు తాజా తీర్పు ద్వారా మరోసారి ధ్రువపడ్డది. పటాకులు కాల్చడంపై అనేక ఆంక్షలు విధించినప్పటికీ, సుప్రీంకోర్టు సామాజిక, మతపరమైన, ఆరోగ్య సంబంధిత అంశాలన్ని పరిగణనలోకి తీసుకున్నది. దీపావళి సమీపిస్తున్న నేపథ్యంలో పటాకులు కాల్చడా న్ని పూర్తిగా నిషేధించకుండా, మరోవైపు ఆరోగ్య సమస్యగా పరిణమించకుండా పరమోన్నత న్యాయస్థానం సమతులమైన తీర్పు ఇచ్చింది. దీనివల్ల ప్రజల మతపరమైన అలవాట్లను గౌరవిస్తూనే, నేటికాలంలో పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యాన్ని గుర్తించింది. పటాకుల పరిశ్రమపై ఆధారపడిన వారి జీవనోపాధి దెబ్బతినకుండా చూడాలన్న విజ్ఞప్తిని కూడా పరిగణనలోకి తీసుకున్నట్టయింది. వాతావరణాన్ని కలుషితం చేయని, పెద్దగా శబ్దం చేయని మెరుగైన పటాకుల ను మాత్రమే అనుమతించింది. ఇందుకు భిన్నమైన పటాకులను ఉత్పత్తి చేయడాన్ని, అమ్మడాన్ని నిషేధించింది. దీపావళి నాడు రాత్రి ఎనిమిది నుంచి పది గంటల వరకు మాత్రమే పటాకులు కాల్చాలని కూడా నిర్దేశించింది. క్రిస్మస్ నాడు, ఆంగ్ల సంవత్సరాది నాడు రాత్రి 11.55 నుంచి 12.30 గంటలకు వరకు మాత్రమే కాల్చాలని కూడా పేర్కొంది. వరుసగా పేలే పటాకులను కూడా నిషేధించింది. దీనివల్ల వాయు, ధ్వని కాలుష్యంతోపాటు చెత్త పేరుకుపోతుందని వివరించింది. 2015లో ఇద్దరు శిశువుల పేరిట ఒక పిటిషన్ దాఖలైంది. ఢిల్లీలో వాయు కాలుష్యం వల్ల, ప్రత్యేకించి పటాకులు కాల్చడం వల్ల తమ జీవించే హక్కుకు భంగం కలుగుతుందని వారి తండ్రి ద్వారా పిటిషన్ దాఖలైంది. దీంతో సుప్రీంకోర్టు గతేడాది పటాకులు కాల్చడాన్ని నిషేధించింది. దీంతో పటాకుల ఉత్పత్తిదారులు తమ జీవనోపాధికి భంగం కలుగుతుందని కోర్టును ఆశ్రయించారు. దీనిపై సమగ్రంగా విచారించిన న్యాయస్థానం పటాకులపై ఆంక్షలు విధిస్తూ తీర్పు ఇచ్చింది. ఇకముందు దేశవ్యాప్తంగా మత విశ్వాసాలు, పర్యావరణ సమస్యలకు సంబంధించి ఈ తీర్పు ఒక మైలురాయిగా మారుతుంది.

సుప్రీంకోర్టు తీర్పులో అనేక ప్రధానాంశాలున్నా యి. హానికర పటాకులను మొదటగా ఉత్పత్తి చేయడాన్ని, అమ్మడాన్నే నిషేధించింది. హానికర పటాకలను నిరోధించే క్రమంలో ఆన్‌లైన్ అమ్మకా లను కూడా నిషేధించడం గమనార్హం. న్యాయస్థా నం ఒక ఢిల్లీని మాత్రమే పరిగణనలోకి తీసుకోకుండా, కాలుష్యాన్ని దేశవ్యాప్త సమస్యగా గుర్తించింది. నిజానికి దేశంలోని అనేక నగరాలు ఇప్పటికే కాలుష్యం బారినపడ్డాయి. ఒక మతానికి చెం దిన పండుగలకే కాకుండా, ఏ మతానికైనా ఈ నిషేధం వర్తిస్తుందని కోర్టు తన తీర్పు ద్వారా స్పష్టం చేసింది. మత భావనలను ఆధారం చేసుకొని ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే హక్కులేద ని పేర్కొన్న ది. రాజ్యాంగంలోని 21వ అధికరణం ద్వారా పర్యావరణ పరిరక్షణకు హామీ లభిస్తుంది. మరోవైపు 25 అధికరణం ద్వారా మత స్వాతంత్ర్యానికి హామీ లభిస్తున్నది. అయితే 25 అధికర ణం 21వ అధికరణానికి లోబడే ఉండాలని న్యాయస్థానం స్పష్టంగా పేర్కొన్నది. ప్రజల ఆరోగ్యానికి, జీవితాలకు నష్టం చేసే మతాచారాని కి 25 అధికరణం కింద హామీ లభించదని న్యాయస్థానం తన తీర్పులో స్పష్టంగా వివరించింది. ఆరోగ్యానికి హాని కలుగనిరీతిలో మతాచారాలను అవలంబించవచ్చునని ఊరట కలిగించింది. పటాకులలో హానికర పదార్థాలు ఏవీ వాడకూడదని పేర్కొన్న సుప్రీంకోర్టు ఇందుకు సంబంధించిన ప్రమాణాలను తనిఖీచేసి ధ్రువీకరించే బాధ్యతను పెట్రోలియం, పేలుడు పదార్థాల భద్రతా సంస్థకు అప్పగించింది. హానికర పదార్థాలున్న పటాకులను ఇప్పటికే తయారుచేసి ఉన్నప్పటికీ వాటిని వినియోగించకుండా తొలిగించాలని కూడా ఆదేశించించింది. దీనివల్ల ప్రమాదకర పటాకులను రహస్యంగా చౌకగా పేదలకు అమ్మే ప్రమాదం లేకుండా చేసింది. పం డుగల సందర్భంగా సామూహికంగా పటాకులు కాల్చడానికి ఉమ్మడి స్థలం కేటాయించాలని కూడా కోర్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. జాతీయ రాజధాని ప్రాంతంలో వారంలోగా ఇటువంటి స్థలాలను గుర్తించాలని కేంద్రానికి, ఢిల్లీ ప్రభుత్వానికి, ఈ పరిధిలోకి వచ్చే ఇతర రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది.

న్యాయస్థానాలు తీర్పులు ఇవ్వడం, ప్రభుత్వాలు చట్టాలు చేయడం సరే, కానీ వాటిని అమ లుచేయడం అంత సులభం కాదు. హానికర పటాకులు అమ్మకుండా ఆయా ప్రాంతాల పోలీసు అధికారి బాధ్యత వహించాలని కూడా న్యాయస్థానం పేర్కొనడం గమనార్హం.

## 38 వార్డులో రావాలి జగన్-కావాలి జగన్



మురళీనగర్ : ఇంటింటికీ నవరత్నాలు హామీలు ప్రచార కార్యక్రమం లో భాగంగా 38వ వార్డు పట్టాభిరెడ్డి తోట ఏరియాలో విశాఖ ఉత్తర నియోజకవర్గశ సమన్వయకర్త కె.కె.రాజు పర్యటించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు బొడ్డు. ఎర్రు నాయుడు, నేదిమెలి రవికుమార్, ఆళ్ళ.శివ గణేష్, నంబాల. ఈశ్వర రావు, పద్మా రెడ్డి, అయినింటి. రవికుమార్ షేఖ్.బాబ్జీ, రాయుడు శ్రీను,కె. చిన్నా,సబ్బవరపు. శ్రీను, హరిపట్నాయక్, జానకిరామ్,ఎస్. టీ.నాయుడు, వి.అప్పల నాయుడు, ఎస్.చంద్ర శేఖర్,డిల్లీ రావు బి.సరస్వతమ్మ, సి.శ్యామల, వి.కమల కుమారి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటు ఒక వజ్రాయుధం - కె.కె.రాజు



మురళీనగర్ : సోమవారం 34వ వార్డు నరసింహ నగర్ ఏరియాలో 34 వ వార్డు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడి.రమణ ఆద్వర్యలో ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యకరమానికి ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ పౌరుడికి ఓటు అనేది వజ్రాయుధం లాంటిదని కనును 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటర్ గా చేరే అవకాశం ఉందని అర్హులైన వారందరూ ఓటు హక్కు కలిగి ఉండాలని లేనట్లయితే వెంటనే ఈ నమోదు చేసుకోవచ్చు అని చెప్పారు ఈ కార్యక్రమంలో పైడి.రమణ తో పాటు హరిపట్నాయక్, వెంకటేశ్వర్లు, నానిబాబు, సన్ని, కుర్మారావు, ఆదిలక్ష్మి, రమణమూర్తి, బాబురావు, సురేష్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## అచ్యుతాపురం - అనకాపల్లి రోడ్డును విస్తరణ చేయాలనీ ఆందోళన

### - ప్రాణాలు పోతున్న పట్టించుకోరా - జనసేన నాయకులు సుందరపు



అచ్యుతాపురం : అచ్యుతాపురం -అనకాపల్లి రోడ్డును విస్తరణ ప్రజామోదంతో చేయాలనీ ఎలమంచిలి నియోజకవర్గ జనసేన పార్టి నాయకులు సుందరపు విజయ్ కుమార్ డిమాండ్ చేసారు . సోమవారం సుందరపు అచ్యు తాపురం నాలుగు రోడ్ల కూడలిలో జన సైనికులతో కలిసి మానవహారంగా ఏర్పడి రోడ్డును విస్తరణ చేయాలంటూ అందోళన నిర్వహించారు .రోడ్డును విస్తరణ చేయకపోవడం వలన ప్రజలు ప్రాణాలు పోతున్న ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని ఆరోపించారు .రోడ్డు విస్తరణ చేపట్టే వరకు జనసేన పార్టి ప్రశ్నిస్తూనే ఉంటుందన్నారు . ఈ అందోళనలో జనసేన నాయకులు శెట్టి చిరంజీవి, కె సతీష్ ,ఎం ప్రవీణ్ కుమార్, వై కిరణ్ , ఎం సూరిఅప్పారావు అధిక సంఖ్యలో జన సైనికులు పాల్గోన్నారు .

## పార్టీల కన్నా ప్రజా సేవే మిన్న

### - సనపల బంగార్రాజు



మాధవధార : పార్టీల కన్నా ప్రజా సేవే మిన్న అని మాధవధార హైస్కూల్ పూర్వ విద్యార్థుల సంఘం చైర్మన్ సనపల బంగార్రాజు తెలిపారు. ఆదివారం మాధవధార తోటలో సనపల బంగార్రాజు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిధిగా బంగార్రాజు పాల్గొని ప్రసంగించారు. పార్టీలతో నిమిత్తం లేకుండా ప్రజా సేవ చేయడమే తన లక్ష్యం అన్నారు. సేవ లోనే జన్మకు సార్థకత ఉంటుందన్నారు. అన్ని పార్టీలు తనకు సమానమే అని పేర్కొన్నారు. ఆయా పార్టీల పెద్దలంటే ఎంతో గౌరవం ఉందన్నారు. తన సేవలు పార్టీలతో నిమ్మిత్తం లేకుండా ఉంటాయన్నారు.

ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు సనపల పాండురంగారావు, వివిధ పార్టీలకు చెందిన పెద్దలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు 600మందికి భోజనాలు ఏర్పాటు చేసారు.

### విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు ప్రారంభించిన

## వాల్తేరు రైల్వే డివిజన్



విశాఖపట్నం : లంచగొండితనం నిర్మూలనే ధ్యేయంగా తూర్పు కోస్తా రైల్వే విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు ప్రారంభించింది. 2022 నాటికి లంచగొండితనం లేని క్లీన్ ఇండియా నిర్మాణమే ధ్యేయంగా దేశ ప్రజలు నడుంబిగించాలని డిఆర్ఎం ముకుల్ శరణ్ మాథుర్ అన్నారు. నవంబర్ 3 వరకు జరగనున్న విజిలెన్స్ వారోత్సవాలలో భాగంగా నగర ప్రజలకు పలు విషయాలపై వాల్తేరు రైల్వే డివిజన్ అధికారులు సిబ్బంది అవగాహన కల్పిస్తూ పలు వ్యాసరచన డిబేట్ పోటీలను నిర్వహించనున్నారు. కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

## అంధులు ఆత్మవిశ్వాసంతో రాణించాలి

### ఉత్సాహంగా ప్రారంభమైన అంధుల క్రీడాపోటీలు



విశాఖ సిటీ : అందులు ఆత్మవిశ్వాసంతో జీవితంలో ముందడుగు వేయాలని, తాము అంధులము కదా అని నిరాశ చెందకుండా చదువులోను, క్రీడలలోనూ రాణించి తామెవ్వరికీ తీసిపోని విధంగా పరిణతి చెందాలని జిల్లా ప్రతిభావంతుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు అన్నారు. పోర్టు కళావాణి స్టేడియంలో సోమవారం నిర్వహించిన అంధుల క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ క్రీడలను కేన్ ఫౌండేషన్. పోర్టు యాజమాన్యం సంయుక్తంగా నిర్వహించడం జరిగింది. ఏపీ బ్లైండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో రాష్ట్ర స్థాయి క్రీడలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై క్రీడలను ప్రారంభించి, క్రీడాకారులను అభినందించారు. అసోసియేషన్ కార్యదర్శి రవికుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో రెండు విభాగాలలో ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, కృష్ణా జిల్లాల నుంచి అత్యంత ఉత్సాహంగా అంధులు పాల్గొన్నారని అన్నారు. కబాడీ, అథ్లెటిక్స్, చెస్ పోటీలను నిర్వహిస్తున్నామని, ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు డిసెంబర్ 17, 18 తేదీలలో నిర్వహించే పోటీలకు పంపడం జరుగుతందని అన్నారు. కెన్ ఫౌండేషన్ ప్రతినిధులు, నేత్ర నిర్వాహకులు, పాఠశాల ప్రిన్సిపాల్ కె. లక్ష్మి, వి. రామస్వామి, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



## మహిళలకు సముచిత స్థానం కల్పించండి

### మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి విమల



నర్సీపట్నం : మహిళలకు సముచిత స్థానం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి విమల అన్నారు. సోమవారం నర్సీపట్నం మండల మహాసభ స్థానిక మార్కెట్ యార్డులో కామిరెడ్డి సూర్యవతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటికి పూర్తిస్థాయిలో మరుగుదొడ్లు లేవన్నారు. మహిళలకు ఆత్మాభిమానం ఎక్కడ ఉందన్నారు. అందాల పోటీలు ఎందుకు అని ప్రశ్నించారు. కనీసం బాలికలకు రుతు రుమాళ్లు ఇవ్వలేని ప్రభుత్వం మహిళలకు ఏం చేయగలదని విమర్శించారు. చట్టాలన్ని చుట్టాలు గానే ఉన్నాయన్నారు. దీనిపై మహిళలు ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు సుబ్బలక్ష్మి, సిపిఐ పట్టణ కార్యదర్శి పెదబుజ్జి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చౌదరి, అంగన్వాడీ అసోసియేషన్ జిల్లా అద్యక్షులు ఎం.అప్పలరాజు, గంగల సత్య అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

### ఇంటర్నేషనల్ కోచ్ కోర్స్‌లో ఏఐబిఎ స్టార్ బాక్సింగ్ కోచ్‌గా అబ్బు

నర్సీపట్నం : ఈ నెల 21 నుండి 27 వరకు హర్యానా బాక్సింగ్ అకాడమీ స్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఇండియా లో జరిగిన ఏఐబిఎ స్టార్ సెలక్షన్ ఎక్సమ్ టెస్ట్‌కు ఆంధ్రప్రదేశ్ నుండి కె.అబ్బును బాక్సింగ్ ఫెడరేషన్ అఫ్ ఇండియా బాక్సింగ్ వారు సెలెక్ట్ చేశారు. ఈ సెలెక్షన్స్ ఇతర దేశాల నుండి శ్రీలంక, జర్మనీ, ఫ్రాన్స్ ఇండోనేషియా యురోప్ దేశాల నుండి కోచ్‌లు కోర్సులో పాల్గన్నారు. ఇండియా నుండి సెలక్షన్స్ క్యాంపులో కె.అబ్బు ఇచ్చిన ట్రైనింగ్ బాక్సింగ్ నేర్పే విధానం కొత్త టెక్నిక్స్ స్పారింగ్ ట్రైనింగ్ ప్లాన్స్‌లో మంచి బాక్సింగ్ కోచ్‌గా అబ్బును సెలక్షన్ చేశారు. అబ్బు సెలెక్ట్ అవ్వడం పట్ల ఏపి బాక్సింగ్ సెక్రటరీ జివి.రవిరాజు, ప్రెసిడెంట్ ద్రోణాచార్య అవార్డు వెంకటేష్‌రావు ప్రత్యేకంగా అభినందించారు.

## అన్నపూర్ణ అక్షయపాత్ర పేరుతో అన్నదానం



నర్సీపట్నం : అన్నపూర్ణ అక్షయపాత్ర పేరు పైన ప్రతి సోమవారం నర్సీపట్నం మరిడీ మహాలక్ష్మి అమ్మవారి గుడి వద్ద మంత్రి అయ్యన్నపాత్రుడు మనవరాలు, అయ్యన్నయువసేన అధ్యక్షులు విజయ్, కుమారుడు రాజేష్ పేరు పైన పేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మంత్రి సతీమణి పద్మావతి, విజయ్‌లు కలిసి పేదలకు స్వయంగా భోజనాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో సిబిఎన్ ఆర్మీ, నర్సీపట్నం సోషల్ మీడియా ఇన్‌చార్జ్ ముమ్మారెడ్డి వెంకటేశ్వర్లు(బుజ్జి) టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## తమ పంట పొలాలకు నీరు రాకుండా చేస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలి



నాతవరం : అన్యాక్రాంతముగా పార్లుకట్టు పై కట్టుకట్టి తమ పంట పొలాలకు నీరు రాకుండా చేస్తున్నారని యల్లవరం శివారు డి.యర్రవరం, యరకంపేట గ్రామస్థులు సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యరకంపేట చెరువు కింద పూర్వం నుంచి 49 ఎకరాల ఆయకట్టు భూములు ఉన్నాయన్నారు. దీనిపై ఆధారపడి పంటలు పండించుకొని జీవనాధారం పొందుతున్నామన్నారు. అయితే మర్రిపాలెం గ్రామానికి చెందిన నందిపల్లి వెంకటరమణ తదితరులు కలిసి అన్యాక్రాంతంగా పార్లుకట్టు పై అక్రమంగా కట్టుకట్టి మా పంట పొలాలకు నీరు రాకుండా చేస్తున్నారన్నారు. దీంతో వరి పంటలు ఎండిపోతున్నాయన్నారు. అంతేకా కుండా అన్యాక్రాంతంగా భూములకు నీరు పారించుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం తహశీల్దార్ కనకారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు, నాయకులు పాల్గొన్నారు.





# మీ కోసం (ప్రజావాణి 290 దరఖాస్తులు)



విశాఖపట్నం: కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన మీ కోసం (ప్రజావాణి) కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి తమ వినతులను అధికారులకు సమర్పించారు. సోమవారం మీ కోసం కార్యక్రమానికి 290 దరఖాస్తులు వచ్చాయి.

జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జాయింట్ కలెక్టర్ జి.సృజన, డిఆర్‌డిఓ చంద్రశేఖరరెడ్డి, జెడ్‌పిసి ఇఓ రమణమూర్తి, పలు ప్రాంతాల నుండి వచ్చిన వారి నుండి స్వయంగా వినతులను స్వీకరించారు.

గృహాలు, రేషన్‌కార్డులు, భూమి వివాదాలు, పింఛన్ల మంజూరు మరియు ఇతర సమస్యలకు సంబంధించిన విజ్ఞాపనలను సమర్పించారు. మీ కోసం కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈనెల 29నుండి నవంబరు 3వతేదీ వరకు విజిలెన్స అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వారోత్సవాలు సందర్భంగా అవినీతిరహిత సమాజాన్ని నిర్మించాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ సోమవారం జిల్లా అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు.

**డయల్ యువర్ కలెక్టర్‌కు 17 ఫోన్‌కాల్స్ :**

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో భాగంగా 17 ఫోన్‌కాల్స్ ద్వారా సోమవారం బాధితులు తమ వినతులను విన్నవించుకున్నారు. జాయింట్ కలెక్టర్ జి.సృజన, చంద్రశేఖరరెడ్డి ఫోన్ కాల్స్ స్వీకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు. జాయింట్ కలెక్టర్ జి.సృజన జిల్లా అధికారులతో మాట్లాడుతూ డయల్ యువర్ కలెక్టర్‌లో వచ్చిన ఫిర్యాదులను నోట్ చేసుకుని వేగవంతంగా పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు.

# అన్నక్యాంటీన్లకి మేము అనర్హులమా ?

చోడవరం : అన్న క్యాంటీను కనీసలు టౌన్ కి మాత్రమే పరిమితమవు తున్నా యంటూ కనీసం మండలస్థాయిలో కేకాకపోయిన నియోజక వర్గస్థాయిలో నైనా పెడితే బాగుంటుందని అంతా మధ్యతరగతి కుటుంబాలు అరవైశాతం కావడంతో బయటిహోటల్స్లో తినేస్తోమత లేక చాల ఇబ్బంది పడుతున్నామనియా ఆకలితోవున్నవాడికి అన్నం విలువ తెలుస్తుంది అన్నట్టు అవసరమున్నచోట పెడితే అన్నక్యాంటీన్ల విలువ తెలుస్తుందని నాయకులు వంద కోట్లు ఖర్చుపెట్టి పనులు చేయంచిన ఇంకా ఎక్కడో ఏదో చేయలేదంటారే తప్ప అథేకడుపుకి పట్టెడన్నం పెడితే ఇకచాలు అంటూ తృప్తి చెందుతారు దీనియందు స్థానిక ఎం ఎల్ ఏ కే ఎస్ న్ రాజుగారు దృష్టి సారిస్తే బాగుంటుందని మధ్యతరగతి వాళ్లకు ఇంకా దిగువనున్నవాళ్లకూ అన్నార్తిని తీరిచినవాళ్లు అవుతారని నలుగురి పెదవులపై నవ్వుల పువ్వుల పోయెంచగలవాడే నాయకుడంటూ నియోజకవర్గ ప్రజలు తామసమస్యను విన్నవించుకొన్నారు.


**DMK ITI (p)**

TRADES: Electrician & Fitter Scholorship for Eligible Candidates

Note: **అతి తక్కువ ఫీజులకు సీటు ఇవ్వబడును**

**Sabbavaram, Visakhapatnam (Dt.) 531035**
**Contract: 83090 08289**

**APOSS** (ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఓపెన్ స్కూల్)

Direct: SSC & Inter (Any group) One Sitting pass Guarantee, DMK Junior College, Sabbavaram, Visakhapatnam (Dt). 531035
Contact: 9441426955, 7396221464

**SREE KUSUMA HARANATH COLLEGE OF EDUCTION (D.ED.,)**

**2017-19 Batch సీట్లు అతి తక్కువ ఫీజులకు ( 1 సం. కలిసొచ్చును )**
**2017-19 Batch సీట్లు కూడా అతి తక్కువ ఫీజులకు ఇవ్వబడును.**

**Sabbavaram, Visakhapatnam (Dt). 531035**
**Contact: 9441426955, 7396221464**


# ఎంపీపీ బెదింపులు మానుకోవాలి

కొయ్యూరు : ఎంపిపి గొలిసింగి సత్యనారాయణ బెదిరింపులు మానుకోవాలని మండలంలో మర్రివాడ పంచాయతీ గుడ్లపల్లి, తాళ్లపాలెం గ్రామస్థులు సోమవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఎంపిపి అకృత్యాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయన్నారు. ఎంపిపి భూకబ్జాలు మానుకోవాలన్నారు. అక్రమ వసూళ్లు అరికట్టాలన్నారు. ప్రజావ్యతిరక విధానాలు మానుకోవాలంటూ నిరసన తెలిపారు. అనంతరం ఎంపిడిఒ రహమాన్‌కు వినతి పత్రంఅందజేశారు.

# మీకోసం' అర్జీలలో పూర్తి వివరాలు ఉండాలి

## పరిపాలనాధికారి పి.రామునాయుడు

నర్సీపట్నం : మీకోసం' కార్యక్రమంలో దాఖలు చేసే అర్జీలలో పూర్తి వివరాలు ఉండాలని సబ్ కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి పి.రామునాయుడు పేర్కొన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమం లో ఆయన ప్రజల నుండి దరఖాస్తులు, ఫిర్యాదులు స్వీకరించారు. సమస్యకు సంబంధించిన వివరాలతో పాటు అవసరమైన పత్రాల నకళ్లను కూడా జత చేసినట్లయితే త్వరగా పరిష్కరించ పడుతుందని తెలిపారు.

కోటవురట్ల మండలం జల్లూరు గ్రామంలో ప్రజోపయోగం గా ఉన్న భూమిని అనర్హులకు ఇండ్ల పట్టా ఇచ్చారని, దానిని రద్దు చేసి అందరికీ ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామానికి చెందిన హరిజనులు ఫిర్యాదు చేశారు. రావికమతం మండలం చీమలాపల్లి పంచాయితి జెడ్.జోగంపేట గ్రామానికి చెందిన కొండదొర గిరిజనులు తమ సాగులో ఉన్న డి- ఫారంపట్టా లో గల భూములను పరవాడకు చెందిన కొంతమంది ఆక్రమించాలని చూస్తున్నారని తమకు న్యాయం చేయవలసిందిగా కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు.

భూమి తగవులు, కుటుంబ తగాదాలు, భూమి సర్వేల గురించి, పట్టాదారు పాసు పుస్తకముల గురించి పలువురు దరఖాస్తులు, ఫిర్యాదులు సమర్పించారు.

# ఘనంగా మొకరనారాయణరావు జన్మదిన వేడుకలు



భీమునిపట్నం : భీమిలి డివిజన్ తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ స్వర్గీయ మొకర నారాయణ రావు 85వ జన్మదినం సందర్భంగా భీమిలి డివిజన్ ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా టీడీపీ అధ్యక్షులు గంటానూకరాజు,కార్యదర్శి గొలగాని నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ముందుగా కాలేజీ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గంటానూకరాజు మాట్లాడుతూ మొకర నారాయణ రావు అందరికీ ఆదర్శమైన నాయకుడనీ అన్నారు. నందమూరి తారక రామారావు టీడీపీ పార్టీ స్థాపించిన నాటి నుంచి ఆయన పార్టీ లో అంచెలంచెలుగా ఎదిగి నట్లు చెప్పారు.మంచి పేరున్న వ్యక్తనీ చెప్పారు.ఈ సందర్భంగా ఆదర్శ హిందీ ప్రేమీమండలి అధ్యక్షులు కె.ఎస్.ఆర్ కృష్ణారావు ఆధ్వర్యంలో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ప్రాధమికోన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు 30మందికి హిందీపండిట్ పుస్తకాలు గంటానూకరాజు,నరేంద్ర కుమార్ చేతులమీదుగా పంపిణీ చేశారు.


ఇంకా ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గాడు సన్యాసి నాయుడు, పెంటపిల్లి యోగీశ్వర్రావు, కాసరపు నాగరాజు,మారోజు సంజీవ్ కుమార్,కనకల అప్పలనాయుడు, గిడుతూరి శ్రీనివాస రావు, చురకల రమణ్,కొక్కిరి అప్పన్న,పోలిరాజు, గూడపురాజు, కోనాడ కనకరాజు,చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ సమీక్షా సమావేశం



భీమునిపట్నం : జనసేన పార్టీ భవిష్యత్ కార్యాచరణకు సంభందించిన ప్రణాలికను తయారు చేసుకోవాలనీ జనసేన పార్టీభీమిలి నియోజకవర్గ కోఆర్డినేటర్ కోన తాతారావు అన్నారు. ఆ పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు తగరపువలస దగ్గర ప్రైవేట్ హాలులో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓట్ల తొలగింపు పై శ్రద్ధ పెట్టి తొలగించిన పేర్లు మరలా నమోదు చేయమని తెలిపారు. ఏ అధికారులకు లోబడి ఉండవద్దనీ,అలాంటి వారికి జనసేన పార్టీ అండగా ఉంటుంధనీ భరోసా ఇచ్చారు.రేషన్ కార్డులు,డ్వాక్రా రుణాలు ఇవ్వక పోతే వచ్చేవరకూ ఎదురు తిరిగి పోరాటం చేయటానికి సిద్దంగా ఉండాలనీ అన్నారు. ఈ సందర్భంగా భీమిలి నియోజకవర్గ నాయకులు అలీవర్ రాయ్ జనసేన పార్టీ బలోపేతానికి చేసిన అవడానికి చేసిన కార్యక్రమాలు, జెండా ఆవిష్కరణ, సభ్యత్వాల వివరాలను సమర్పించారు.భీమిలి నియోజక వర్గ పరిధిలోని 12రోజుల వ్యవధిలోనే 4000 పైగా సభ్యుత్వాలు నమోదు అయినట్లు అలీవర్ రాయ్ తెలిపారు.ఇంకా ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు,సేవాదళ్ సభ్యులు, జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నా భూమి నాకు ఇప్పించండి : ఓ గిరిజనుడు వేడుకోలు



అనంతగిరి : గిరిజనుడు అమాయకత్వాన్ని ఆశగా చేసుకొని య 5 .32 సెంట్లు భూమి ని కబ్జా చేసిన వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది ఈ భూ కబ్జా మనం ప్రత్యే కథనం అనంతగిరి మండలం రొంపల్లి పంచాయితీ కి చెందిన నీళ్ల గుడి గ్రామస్తుడు పోతూరు లక్ష్మణ్ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి దశాబ్ద కాలంగా తాత ఆదీనంలో నుండి నిలగుడ్డి గ్రామంలో ఉన్న ఐదు ఎకరాల 32 సెంట్ల సాగు భూమిని మా గ్రామంలో ఉన్న ఇద్దరి వ్యక్తుల సహాయంతో విశాఖపట్నం నాకు చెందిన రాధమ్మ అను గిరిజ నేతరాలు కబ్జా చేసిందని ఎన్నిమార్లు ఈ విషయమై స్థానిక తహశీల్దారు కార్యాలయానికి నా భూమి నాకు ఇప్పించమని మొరపెట్టుకున్నా నా గోడును పట్టించుకోవడంలేదని రెవిన్యూ అధికారులు ఉన్న వారికే వత్తాసు పలుకుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే నేను అమాయక పేద గిరిజనులను కాబట్టే నా మాటను అధికారులు పట్టించుకోవడం లేదని వారు విమర్శించారు. ఇప్పటికైనా నా భూమిని గిరిజనేతరులు నుండి విడిపించి నాకు అప్పగించాలని కోరుతున్నారు నాకు నా భూమిని ఇప్పించకపోతే గిరిజన సంఘాలతో ప్రజా సంఘాలతో కలిసి పోరాటం చేస్తానని వారు హెచ్చరించారు.

# అమ్మవారికి బంగారు గొలుసు వితరణ


శ్రీశైలం : ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీశైల మహాక్షేత్రంలో కొలువైన భ్రమరాంబదేవి అమ్మవారికి బంగారు గొలుసును విరాళంగా అందజేసారు. హైదరాబాదుకు చెందిన బొంతల శివరమేష్ అనే భక్తుడు 22 గ్రాముల బంగారు చంద్రహారాన్ని వితరణగా ఇచ్చినట్లు పర్యవేక్షకులు హరిదాస్ తెలిపారు. దాత కుటుంబ సభ్యులకు అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఆశీర్వచనాలు పలికి, స్వామి అమ్మవార్ల ప్రసాదాలు, శేషవస్త్రాలను బహూకరించారు.

# చంద్రన్న బీమా ఉత్తర్వుల పత్రం అందజేత



కంచరపాలెం : జివియంసి 41 వార్డు పరిధి అశ్వనిపాలెం ప్రాంతానికి చెందిన తుతికా వీరభద్రరావు ( 43) ఇటివలే ఆనా రోగ్యంతో మృతి చెందడంతో మృతుని కుటుంబ సభ్యు లకు ఆర్థిక సహాయంగా 1 .95 లక్షల చంద్రన్న బీమా ఉత్తర్వుల పత్రాన్ని టీడీపి వార్డు నాయకులు పెంటకోట అజయ్ బాబు సోమవారం ఉదయం మృతుని కుటుంబ సభ్యు లకు అందజేశారు. ఇప్పటికే మృతుని కుటుంబానికి దహన సంస్కారాల నిమిత్తం చంద్రన్న బీమా నగదు 5 వేల రూపాయ లను అందజేయడం జరిగిం దన్నారు. కార్యక్రమంలో జీవీఎంసీ ఎ.పి.డి బంగరురాజు, బీమా మిత్ర సభ్యురాలు భవాని , టీడీపీ 40 వ వార్డు కార్యదర్శి సదరం జ్ఞానేష్, టీడీపి వార్డు నాయ కుడు కార్తీక్ కుట్టా, తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

# లక్షా 62వేల చేప పిల్లలు విడుదల



గొలుగొండ : సోమవారం మత్స్యశాఖ ఆధ్వర్యంలో తాండవ రిజర్వాయర్‌లో లక్షా 12వేల చేప పిల్లలను మత్స్య శాఖ ఏడిఎ నిర్మలకుమారి విడుదల చేశారు. మండలంలో సాలికమల్లవరం పంచాయతీ వెంకటాపురం గ్రామం వద్ద తాండవ రిజర్వాయలో ఈ చేప పిల్లలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటివరకూ తాండవ రిజర్వాయర్లో సుమారు 8 లక్షల చేప పిల్లలు ఈ ఏడాది వదిలామన్నారు. 89 వేల రాగండి, 73వేల కట్ల రకాల చేప పిల్లలు వదిలామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డిఒలు సీతారామరాజు, ఆశాజ్యోతి, స్వదేశీ మత్యకారుల సొసైటీ అధ్యక్షుడు పోకనాటి శ్రీను, కార్యదర్శి మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# ఇగ్నోలో విజిలెన్సు వారోత్సవాలు




విశాఖపట్నం : భారత ప్రభుత్వం, కేంద్ర విజిలెన్సు కమీషన్ ఆధ్వర్యంలో అక్టోబరు 29 నుంచి నవంబరు 3, 20108 వరకు దేశవ్యాప్తంగా నిర్వహించే 'విజిలెన్సు వారోత్సవాలు' ఎంవీపీ కాలనీలో స్థానిక ఇగ్నో ప్రాంతీయ కేంద్రం ఉషోదయ జంక్షన్ వద్ద ప్రారంభమయ్యాయని ఇగ్నో ప్రాంతీయ సంచాలకులు డా. ఎస్. రాజారావు అన్నారు.

ఈ సంవత్సరం "అవినీతి నిర్మూలన నవ భారత నిర్మాణం" అనే అంశాన్ని ప్రధానంగా తీసుకొని దేశ వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ, విశ్వవిద్యాలయాల్లోనూ, ఇతర సంస్థలలోనూ వివిధ కార్యక్రమాలు చేపడతారని, విశాఖపట్నం ఇగ్నో ప్రాంతీయ కేంద్రంలోనూ, దాని పరిధిలోని అధ్యయన కేంద్రాలలోనూ విద్యార్థుల నుద్దేశించి వ్యాసరచన, వక్తృత్వ మరియు చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. విజిలెన్సు వారోత్సవాల ప్రారంభం సందర్భంగా సోమవారం ఇగ్నో ప్రాంతీయ కేంద్రంలో అధికారుల చేత, ఉద్యోగులచేత "సమగ్రతా ప్రతిజ్ఞ"ను చేయించిన ఆయన, ఉద్యోగులనుద్దేశించి ప్రసంగించారు.


కార్యాలయంలో గానీ, ఇతర ప్రదేశాలలో గానీ తమ దైనందిన కార్యకలాపాలలో నిజాయితీని, పారదర్శకతను పాటించి తద్వారా సమాజాభివృద్ధికి, దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డా.జి. ధర్మారావు, సహాయ రిజిస్ట్రారు ఏ.ఎల్.పి. రావు, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.


**CHANGE OF NAME**

**I, KOTARU LAKSHMI SATYA SUPRIYA \(old name) D/o.Perantalu, Hindu, age 19 years, Student, Residing at r/at D.No.48-1-7, Srinagar, Visakhapatnam Shall hence forth be known as KOTARI LAKSHMI SATYA SUPRIYA (new name)**







## జనసేన నాయకుడికి

# రౌడీల బెదిరింపు

## ప్రాణ రక్షణ కోసం పోలీసులకు ఫిర్యాదు

అనకాపల్లి : జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వెల్లంకి గోవిందుపై కొందరు రౌడీలు బెదిరింపులకు దిగారు. చంపేస్తామని బెదిరించడంతో ఆయన పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు కాపీ అందజేశారు. తుమ్మపాల గ్రామానికి చెందిన పొన్నాడ లోవ ప్రసాద్ అనే వ్యక్తి నాలుగు రోజుల క్రితం మరో నలుగురితో కలిసి తన ఇంటికి వచ్చి వాకబు చేశాడని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. అప్పటి నుంచి ఈ వ్యవహారంపై తనకు అనుమానం వచ్చిందని కూడా తెలిపారు. అయితే ఆదివారం అర్ధరాత్రి సమయంలో పవర్ అడ్డా అనే వాట్సప్ గ్రూపులో నేరుగా తనను బెదిరిస్తూ వాయిస్ మెసేజ్ లు పెట్టడంతో తనకు ప్రాణ హాని ఉందని అర్థమైందన్నారు. ఈ మేరకు తనకు ప్రాణ రక్షణ కల్పించాలని., బెదిరింపులకు దిగిన వ్యక్తి పైన, అతని వెనుక ఉన్న వారిపైనా చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని గోవిందు పోలీసులను కోరారు.


**IN THE HONOURABLE COURT OF PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM.**

**O.S.104/2017**

**Between :**
**Smt. Lanka Lakshmi ...Plaintiff**
**And**
**Dara Prasad ...Defendant**

**NOTICE**

**To**
**Dara Prasad**
**S/o. Chanti, Residing At Muthyamamba Colony, Opp: Water Tank, Vepagunta, Visakhapatnam-47.**

Please take notice that the above named plaintiff has institute the above suit against you. You are hereby summoned to appear in the above court in person or through a pleader duly instructed, and the matter stands posted to **12-11-2018 at 10.30 A.M** for your appearance, in default of your appearance on that day the suit will be heard and determined in your absence basing on the material available in the court.

**M.S.GOUTHAM**
**M.APPA RAO**
**D.PRASAD**
**Advocates**
**Visakhapatnam.**
**Cell No: 9885111921**



**బహిరంగ ప్రకటన**

ఇందుమూలంగా ప్రజలు యావన్మందికి విశాఖపట్నం జిల్లా విశాఖపట్నం మండలం రామలక్ష్మణపురం, చినగదిలి డో॥ నెం.18-367/1 కా॥లు శ్రీ తమ్మినైన బాబూరావు అను నేను తెలియజేయునది ఏమనగా, నేను తేది 10-08-2018న శుక్రవారంనాడు విశాఖపట్నం, హనుమంతువాక జంక్షన్‌లో బయలుదేరి మధురవాడలో ఉన్న మా వియ్యంకుడు గారి ఇంటికి వెళ్ళుటకై కొమ్మాది జంక్షన్‌లో ఆటోలో దిగితిని. ఆటో దిగినప్పుడు నా వద్ద ఉన్న లెదరు బ్యాగును ఆటోలో మరిచిపోయి, మా వియ్యంకుడు ఇంటికి వెళ్లిపోయాను. కావున ఆటోలో నా లెదర్ బ్యాగు పోయింది. అందులో నా తాలూకా విలువైన డాక్యుమెంట్లు, ఒక స్టేపులరు, క్యాలిక్యులేటరు, ఒక బాల్‌పెన్ మరియు పెదవాల్తేరులో గల మా తాలూకా జాగా డాక్యుమెంటు ఉన్నవి. ఈ వివరములు ప్రకారము సదరు డాక్యుమెంటు గల లెదరు బ్యాగు ఎవ్వరికైననూ దొరికిన ఎడలా ఈ దిగువ అడ్రసునకు తెలియజేయ ప్రార్థన. లేనియెడల సమాచారము ఈ దిగువ ఫోన్ నంబరుకి ఫోన్ చేసిన యెడల నేను స్వయంగా వీ వద్దకు వచ్చి పొందగలను.

ఇట్లు
తమ్మినైన బాబూరావు
S/o.లేటు జగన్నాధం నాయుడు
డో॥నం: 18-3-67/1
రామలక్ష్మణపురం
చినగదిలి, విశాఖపట్నం.
**Contact No: 9030017799**

# ప్రతిజ్ఞచేసిన ఉద్యోగులు



*యానాం : విజిలెన్స్ అవేర్‌నెస్ డేను పురస్కరించుకొని ఉద్యోగులు ప్రతిజ్ఞ చేసారు. సోమవారం ఉదయం స్థానిక పరిపాలనాధికారి కార్యాలయంలో పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు ఉద్యోగులచే ప్రతిజ్ఞ చేయించారు. వివిధ శాఖలలో అకస్మికంగా తనిఖీచేసేటప్పుడు తెలుసుకోవలసిన విషయాలపై చదివి వినిపించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ పి. సూర్యనారాయణ, సమాచారం శాఖ అధికారి కాళ్ళ సత్యనారాయణ, కోన ముక్తేశ్వరరావు, కొల్లు ప్రసాద్, జి బాలయోగి, నిక్‌నెట్, పరిపాలనాధికారి కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.*

## విమోచనా దినోత్సవానికి భారీ ఏర్పాట్లు

యానాం: పుదుచ్చేరి విమోచనా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడానికి భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు తెలిపారు. నవంబర్ 1న పుదుచ్చేరి విమోచన దినోత్సవానికి జాతీయ పతాకా విష్కరణను పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు ముఖ్యఅతిధిగా విచ్చేసి జాతీయ జెండా ఆవిష్కరిస్తారన్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసామన్నారు. ఈ సందర్భంగా జాతీయ నాయకులు విగ్రహాలకు, ప్రభుత్వ కార్యాలయాలకు, వివిధ దేవాలయాలకు విద్యుత్ అలంకరణ చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు అందరూ తరలివచ్చి జయప్రదం చేయాలన్నారు. ఇప్పటికే ప్రముఖులు అందరికీ ఆహ్వానం ఇవ్వడం జరిగిందన్నారు.

## మార్షల్ ఆర్ట్సులో రావులపాలెం విద్యార్థుల ప్రతిభ



రావులపాలెం : విద్యార్థులు మానసిక ప్రశాంతత పొందేందుకు క్రీడలను అలవర్చుకోవాలని ప్రభుత్వ డిగ్రి, జూనియర్ కళాశాలల అభివృద్ధి కమిటీ చైర్మన్ పోతంశెట్టి కనికిరెడ్డి అన్నారు. ఇటీవల గుంటూరు జిల్లా చిలకలూరు పేటలో న్యూమాంక్స్ కుంగ్‌ఫూ నిర్వహించిన సౌత్ ఇండియా కుంగ్‌ఫూ మార్షల్ ఆర్ట్స్ ఓపెన్ చాంపియన్ షిప్ టోర్నమెంటులో రావులపాలెం విద్యార్థుల ప్రతిభ కనబర్చారు. వైట్ బెల్ట్ సబ్ జూనియర్స్ బాలు విభాగంలో కర్రి విష్ణు నిశ్చల్‌రెడ్డి ప్రథమస్థానంలో వెలగల ప్రసాద్ రెడ్డి ద్వితీయ స్థానంలో నిలిచారని, 'బి' విభాగంలో వైట్‌బెల్ట్ స్పారింగ్‌లో ప్రథమ స్థానంలో కోనాల భరత్‌కుమార్, జూనియర్స్ ఎల్లో బెల్ట్ బాలుర విభాగంలో మల్లిడి రామకృష్ణారెడ్డి ద్వితీయ స్థానం, బాలికల సబ్ జూనియర్స్ వైట్‌బెల్ట్ విభాగం స్పారింగ్‌లో మాగాపు యశస్వి మాలతీ దేవి ప్రధమస్థానం, జూనియర్స్ వైట్‌బెల్ట్ స్పారింగ్ నందు వీటి సంధ్య ప్రథమస్థానంలో, ఎల్లో బెల్ట్‌విభాగం స్పారింగ్‌లో కోనాల సౌమ్య ప్రథమ స్థానం సాధించారన్నారు.

విద్యార్థుల గెలుపుకు అహర్నిశలు కృషి చేసిన మార్షల్ ఆర్ట్స్ కోచ్ ఈ సత్యశ్రీ ని, విద్యార్థినీ విద్యార్థులను డిసిఎమ్ఎస్ చైర్మన్ కె.వి. సత్యనారాయణరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ కొవ్వూరి జగన్నాధరెడ్డి, ఏఎమ్‌సి డైరెక్టర్ కోనాల వెంకట్రావు, తల్లిదండ్రులు పలువురు అభినందించారు.

## అటవీ సంరక్షణకు ప్రత్యేక చర్యలు

పెద్దాపురం: రాష్ట్ర ప్రభుత్వం అటవీ సంరక్షణకు ప్రత్యేక దృష్టి సారించినదని చీఫ్ ఫారెస్టు కన్సర్వేటర్ డి. నళినీ మోహన్ అన్నారు. ఆదివారం ఉదయం స్థానిక పెట్రోలు బంకువద్దగల అటవీశాఖకు చెందిన బృందావనం నర్సరీని ఆయన సందర్శించారు. నర్సరీలో పెరుగుతున్న మొక్కల వివరాలను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ సంరక్షణకు ప్రభుత్వం కృషిచేయడంతోపాటు పర్యావరణ పరిరక్షణ చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఇప్పటికే వనం మనం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఒ ఆర్ శ్రీనివాస్, ఫీల్డు ఆఫీసర్ ఎం. శివకుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## దేవీ ఆలయం వద్ద అన్నదానం

యానాం: నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా కనదుర్గమ్మ దేవాలయం వద్ద భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం త్యాగారాజువీధిలో కనకదుర్గమ్మ దేవాలయం వద్ద ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. యానాం పరిసర ప్రాంతాలనుండి వేలాదిగా తరలివచ్చి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతియేటా నవరాత్రుల ముగింపు సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించడం పరిపాటిగా వస్తుంది ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు భక్తులకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## రొటరీ క్లబ్ ఆద్వర్యంలో శానిటరీ నేప్ కేన్స్ పంపిణీ




అన్నవరం: తూ.గో.జిల్లా స్దానిక రోటరీ క్లబ్ ఆఫ్ అన్నవరం మరియు ఆలిండియా విమెన్స్ కాన్ఫరెన్స్ కాకినాడ వారు సంయుక్తంగా బెండపూడి, చిన్నయ్యపాలెం, స్దానిక దేవస్థానం హైస్కూల్, జిల్లా పరిషత్ హైస్కూల్, తుని కస్తూరిబా బాలికా విద్యాలయం పాఠశాలలకు శానిటరీ నాప్ కీన్స్ సుమారు 250 మంది విద్యార్థులకు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా విమెన్స్ కాన్ఫరెన్స్ సభ్యులు భానుమతి, పద్మజావాణి, లక్ష్మీకాంతం, విజయలక్ష్మి మరియు రోటరీ క్లబ్ సభ్యులు డాక్టర్ శ్రీకాంత్ విద్యార్థులకు పరిశుభ్రత, శానిటరీ నాప్ కేన్స్ వాడకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సదరు పాఠశాలల ఉపాధ్యాయులు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ రవి మాష్టారు, సెక్రటరీ సరమర్ల.మధుబాబు, లెక్చరర్ వెంకట్, రాయి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రేవతికి ఘన సన్మానం



విశాఖపట్నం: అక్కయ్యపాలెం అడవివరంలో ఉన్న బాలయోగి గురుకుల ప్రతిభా పాఠశాల 2017-2018 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 99 మంది విద్యార్థి, విద్యార్థునులు 10వ తరగతి పరీక్షలు వ్రాయగా తెలుగు సబ్జెక్ట్‌లో మొత్తం 41 మందికి 100 శాతం ఉత్తీర్ణత సాధించడం వల్ల కళాశాల మరియు పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. రూపావతి మరియు విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్ ఉపాధ్యాయుల సమక్షంలో అడవివరంలో బాలయోగి గురుకుల ప్రతిభా పాఠశాలలో వడ్డీ రేవతికి ఘనంగా సన్మానం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. రూపావతి మరియు డిస్ట్రిక్ట్ కో- ఆర్డినేటర్స్ వాళ్లు మాట్లాడుతూ విద్యార్థులకు చదువులో తీర్చిదిద్దడం వడ్డీ రేవతితో ఎప్పుడూ ముందుంటారని అన్నారు.



*అశీలుమెట్టవద్ద గల టిడిపీ కార్యాలయంలో డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ఈ సందర్భంగా సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.*

## కాలినడకన వాడపల్లి చేరుకున్న అయ్యప్ప భక్తులు



రావులపాలెం : కోరిన కోర్కెలు తీర్చే వాడపల్లి వెంకన్న ఆలయానికి స్థానిక అంబర్‌చెరఖా వద్ద గల అయ్యప్ప శిబిరంలోని వంద మంది అయ్యప్ప మాలధారులు కాలినడకన చేరుకున్నారు. లోక కళ్యాణార్థం, శబరిమల పవిత్రతను కాపాడాలని, హిందూ ధర్మాన్ని అందరూ ఆచరించాలని, హిందువుగా ఉంటూ హిందూ మతాన్ని రక్షించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్క హిందువుపైన ఉందని, స్వామియే శరణం అయ్యప్ప అంటూ శబరిమల పవిత్రతను కాపాడాలంటూ నినాదాలతో భక్తి శ్రద్దలతో రావులపాలెం నుండి సుమారు నూరు మంది అయ్యప్ప భక్తులు భక్తి పారవశ్యంతో కాలినడకన వాడపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్నారు.

ప్రముఖ లాయరు పడాల వెంకట రెడ్డి స్వామి, గురుస్వామి ఎనుముల సూర్యనారా యణల ఆధ్వర్యంలో జరిగిన కాలినడక యాత్ర అయ్యప్ప నామస్మరణతో మారుమ్రోగుతూ సాగుతున్న ఈ యాత్రకు మార్గ మధ్యలో గ్రామస్తులు సైతం ప్రత్యేక ఆహ్వానాలు పలుకుతూ సాగిన స్వాములు వేంకటేశ్వర స్వామి దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. వీరికి ఆలయ చైర్మన్ కరుటూరి నంసింహారావు, ఈఓ ముదునూరి సత్యనారాయణ రాజులు ఏర్పాట్లు చేసారు.

## జనసేన పార్టీలో భారీగా చేరికలు



గాజువాక: విశాఖపశ్చిమ నియోజకవర్గం పారిశ్రామికప్రాంతంలో సుమారు 600మంది జనసేనా తీర్థం పుచ్చుకున్నారు. 49వ వార్డు మల్కాపురం మరిడిమాంభ కళ్యాణ మండపంలో పశ్చిమ నియోజకవర్గం జనసేనపార్టీ నాయకులు డాక్టర్ పి.వి.సురేష్ ఆధ్వర్యంలో భారీగా వివిధ పార్టీలకు చెందినవారు జనసేనా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా జనసేన పార్టీ సమన్వయకర్త గొలగాని అశోక్‌కుమార్ పాల్గొని పార్టీలో చేరిన వారికి పార్టీ కండువను వేసి ఆహ్వానించారు. ఈ సంధర్బంగా అశోక్‌కుమార్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. పార్టీ సిద్ధాంతాలను, పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ విధానాలను నచ్చి అనేక మంది పార్టీలో చేరుతున్నారని అన్నారు. రాష్ట్రంలో జరిగే ఎన్నికలకు తామ సిద్ధంగా ఉన్నామని, విజయం తథ్యమన్నారు. పార్టీ అధికారంలోకి వస్తే ఏపీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని, ముఖ్యంగా బడుగుబలహీన, యువతకు తగిన ప్రాధాన్యతనిచ్చి వారి సంక్షేమం కోసం కృషి చేస్తామని అన్నారు. పి.వి.సురేష్ మాట్లాడుతూ నియజకవర్గంలో అన్ని వర్గాలను కలుపుకొనిపోతూ పార్టీ ప్రతిష్టకు కృషి చేస్తానన్నారు. అందులో భాగంగానే ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు యువత ఆకర్షితులవుతున్నారని, ప్రజాసేవలో జనసేనపార్టీ ముందుంటుందని అందుకు మేమంతా అధిష్ఠానం ఆదేశాలమేరకు పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తిత్లీ బాధితులకు ఎన్ఎఫ్‌హెచ్‌ఆర్‌సి సహాయం



శ్రీకాకుళం: శ్రీకాకుళం జిల్లాలో సంభవించిన తిత్లీ తుఫాను బాధితుల సహాయార్థం జాతీయ మానవ హక్కుల సమాఖ్య జాతీయ అధ్యక్షులు డాక్టర్ బి.జి.ఎం. రెడ్డి నేతృత్వంలో బియ్యం, పాలు, నిత్యావసరాలు మరియు మందులు పంపిణీ చేయుటకు ఒక బృందం శ్రీకాకుళం బయలుదేరింది. 16 వస్తువులతో కూడిన సుమార 200కు పైగా కిట్లు పంపిణీకి సిద్ధం చేశారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు బిజిఎం రెడ్డి మాట్లాడుతూ తుఫాను వల్ల జీవనాధారం కోల్పోయిన కుటుంబాలకు మానసిక స్థైర్యం నింపేందుకు తమ సమాఖ్య పూర్తి సహకారం అందించేందుకు సమాయత్తందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్‌హెచ్‌ఆర్‌సి విశాఖ జిల్లా అధ్యక్షులు జనపాల లవకుమార్, ఉత్తరాంధ్ర అధ్యక్షులు కూన సతీష్ కుమార్, మీట్‌యు ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత కోనాడ సుదర్శన్ పాల్గొన్నారు. స్వచ్ఛందంగా సహాయ సహకారాలు అందించిన ప్రతీ ఒక్క సభ్యునికి ధన్యవాదములు తెలియజేశారు.



*గ్రేటర్‌విశాఖ 26వ వార్డులో పండావీధిలో శ్రీదేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పదివేలు మందికి అమ్మవారి అన్నప్రసాదాన్ని అందచేశారు. దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ఉత్సవాలకు హాజరై అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నాయన రాజారెడ్డి, బుచ్చా అప్పలనాయుడు, నాయన నాగభూషణం, నాయన వెంకటరావు, బుచ్చా శ్రీను, బుచ్చా రామిరెడ్డి, తాడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.*

## నిరుద్యోగ భృతి కోసం వికలాంగుల ధర్నా



విశాఖపట్నం : వికలాంగులకు యువనేస్తం పథకం కింద రూ.1000 నిరుద్యోగ భృతి ఇవ్వాలంటూ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పిఆర్‌డి) జిల్లా కమిటీ ఆధ్వర్యాన విశాఖ నగరంలోని జివిఎంసి గాంధీ విగ్రహం ఎదుట సోమవారం వికలాంగులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడూరు అప్పలనాయుడు మాట్లాడారు. వికలాంగుల హక్కులను టిడిపి ప్రభుత్వం హరించడం దారుణమన్నారు. సరైన వసతులు, విద్యాలయాలు, రవాణా సౌకర్యాలు లేకున్నా వ్యయప్రయాసలకోర్చి వికలాంగులు విద్యను కొనసాగిస్తున్నారని చెప్పారు. వీరిలో ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇతర ఉన్నత విద్యలను అభ్యసించిన వారు జిల్లాలో వేలాది మంది నిరుద్యోగులుగా ఉన్నారన్నారు. వీరి కుటుంబాలు దుర్భర స్థితిలో ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో వారికి అండగా నిలవాల్సిన ప్రభుత్వం సంక్షేమ పథకాల్లో భాగస్వాములను చేయకపోవడం అత్యంత దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా 10వ తరగతి వరకూ చదివిన వారికి వయస్సుతో సంబంధం లేకుండా యువనేస్తం పథకంలో భాగంగా రూ.1000 నిరుద్యోగ భృతి ఇవ్వాలన్నారు. లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జిల్లా కార్యదర్శి బుగిడి నూకప్పారావు, నగర అధ్యక్షులు పాల వెంకయ్య మాట్లాడుతూ వికలాంగుల చట్టం - 2016 రాష్ట్రంలో అమల్లోకి వచ్చి రెండేళ్లు కావొస్తున్నా చంద్రబాబు సర్కారు డ్రాఫ్ట్ రూల్స్‌ను రూపొందించకపోవడం శోచనీయమన్నారు. ఫలితంగా వికలాంగుల సంక్షేమం రాష్ట్రంలో కుంటుపడిపోయిందన్నారు. గతేడాది ప్రకటించిన 2600 ఉచిత మోటారు బైకులను నేటికీ ఇవ్వలేదన్నారు. వికలాంగులకు రిజర్వేషన్లు అమలు కావడం లేదన్నారు. బ్యాగ్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. శారీరక వికలాంగులను రోస్టర్ పాయింట్లలో 10లోపునకు తెచ్చి ఉద్యోగావకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి మండలంలో సదరం సర్టిఫికెట్ల జారీ శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. షరతులు లేకుండా సులభతరమైన, రాయితీతో కూడిన రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పై సమస్యలను తక్షణమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం డిఆర్ఓ చంద్రశేఖర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు మారిశ శివాజీ, ఉపాధ్యక్షులు, ఆనందపురం మాజీ సర్పంచి కోరాడ అప్పలస్వామి నాయుడు, నాయకులు బుద్ధ ధనలక్ష్మి, ఈశ్వరరావు, రెహమాన్, పుష్ప, కనకరాజు, దుర్గారావు, అప్పలకొండ పాల్గొన్నారు.

## మొక్కుబడిగా మునిసిపల్ కౌన్సిల్ సమావేశం

పెద్దాపురం: సోమవారం జరిగిన పెద్దాపురం మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో పట్టణ సమస్యలు ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం పట్ల ప్రజలలో అసంతృప్తి వ్యక్తం అవుతుంది. ప్రజలు సమస్యలు చెప్పడం అధికారులు సర్దిచెప్పడం అలవాటుగా మారి పోయిందని, అజండాలు ఆమోదించడం ఆనవాయితీగా మారిందని అంటున్నారు. రోడ్డులు వెడల్పు గురించి ఎవ్వరూ కౌన్సిల్ అడగరు. బయపడుతూ ప్రయాణించవలసిన పరిస్థితి గురించి పట్టించుకోరు, దానికి పరిష్కారం అడగరని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేవలం గోటితో పోయే సమస్యలు చర్చించి సమావేశం ముగించడం సరికాదని ప్రభుత్వ నిధులతో జరుగుతున్న అభివృద్ధి అందరికీ చేరాలని ప్రజలు కోరుతున్నారు.

## వైయస్‌జగన్‌పై హత్యాయత్నంనకు పాల్పడిన శ్రీనివాస్‌ను సహకరించిన హర్షవర్ధన్‌ను కఠినంగా శిక్షించాలి



గాజువాక: రాష్ట్ర ప్రతిపక్షనేత, వైకాపా అధ్యక్షులు వైయస్‌జగన్‌పై హత్యాయత్నానికి పాల్పడిన శ్రీనివాసరావును, అందుకు సహకరించిన ఫూజియన్ హోటల్ యజమాని హర్షవర్ధన్‌ను రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని రాష్ట్ర వైకాపా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మార్డపూడి పరదేశి డిమాండ్ చేసారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రప్రతిపక్షనేత జగన్ పై హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తి పై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమని, అధికార ప్రభుత్వం నిర్లక్షానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. ఈ విషయాన్ని తెదేపా ప్రభుత్వం తనకు అనుకూలంగా మల్చుకుంటుందని విమర్శిం చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీరును రాష్ట్ర ప్రజలు గమనిస్తు న్నారని ఇప్పటికైన నేరానికి పాల్పడిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. విశాఖ ఎయిర్‌పోర్టులో జరిగిన ఈ సంఘటనకు ఎయిర్‌పోర్టు ఇంచార్జ్ వేణుగోపాలరావును కూడా బాధ్యున్ని చేయాలని డిమాండ్ చేసారు. హత్యాయాత్నానికి నిందుతుడు ఉపయోగించిన ఆయుధాన్ని ఎయిర్‌పోర్టులోనికి ఎలా తీసుకొచ్చాడో విచారణ చేయాలని అందుకు బాధ్యులను కఠినంగా శిక్షించాలని, లేని యెడల తెదేపా ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక మానదని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు నక్కావెంకట రమణ, రెడ్డి జగన్నాధం, పల్లాచినతల్లి, కొయ్యభారతి, కాకి నిర్మలరెడ్డి, మస్తానప్ప తదితరులు పాల్గొన్నారు.

## హరేకృష్ణ మూవ్‌మెంట్ దీపోత్సవము-2019 (దామోదరమాసం)



విశాఖపట్నం : దామోదరమాసం ఆరోవ రోజు సోమవారం శ్రీ శ్రీ నిటాయి గౌరంగ మందిరములో దీపోత్సవం కార్యక్రమములో మహిళలు, స్టూడెంట్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ శ్రీ నిటాయి గౌరంగ విగ్రహా లను పుష్పములతో ప్రతేకంగా అలంక రించడం జరిగింది. తులసి మాత పూజతో ప్రారంభిచడం జరిగింది.

ఆశ్రయ దీక్ష : రోజు మందిరంకు వచ్చు భక్తులు హరే కృష్ణ మూవ్మెంట్ వ్యవస్థాపక ఆచారాలు శ్రీ శ్రీ భక్తి వేదాంత స్వామి ప్రభుపాద గారు రచించిన బుక్స్ చదువుతూ, భగవద్ గీత ప్రవచనములు వింటూ శ్రీ శ్రీ భక్తి వేదాంత స్వామి ప్రభుపాద గారి సిద్ధాంతాలకు ఆకర్షితులై శ్రీ శ్రీ నితాయి గౌరంగా మందిరములో' శ్రీ శ్రీ భక్తి వేదాంత స్వామి ప్రభుపాద గారి ఆశ్రయ దీక్ష ను 70 మంది ఈ రోజు సాయంత్రం తీసుకున్నారు.

ఆశ్రయ దీక్ష నియమాలు

1.ప్రతి రోజు హరే కృష్ణ మంత్రం జపము రొండు మాలలు చేయడం

2. మాంసాహారం వు మరియు గుడ్డు స్వకరిచ రాదు .

3..మత్తు పదార్థాలు మరియు మద్యం స్వకరించరాదు

4. జోధము ఆడరాదు

5.అక్రమ సంభందములు ఉండరాదు

6. ఆధ్యాతిక గ్రంధాలూ చదువుతూ, మందిరములో సేవ చేయ వలెను. ఆశ్రయ దీక్ష సమయములో శ్రీ శ్రీ భక్తి వేదాంత స్వామి ప్రభుపాద చిత్రపతం వద్ద ప్రమాణం చేచినారు.

ఆశ్రయ దీక్ష తీసుకో వాదము తమ అదుష్టముగా భావించినాము అని భక్తులు తెలిపినారు. ఈ కార్యక్రమము అనంతరము వివిధ సంగీత వాయిద్యాల నడుమ భక్తులు సంకీర్తన కార్యక్రములలో స్టూడెంట్స్ డాన్సులు చేస్తూ కార్యక్రములో పాల్గున్నారు .దామోదర అష్టకము పాడుతూ భక్తులు ఆనంద తన్మయము చెందినారు.

భక్తులు అధిక సంఖ్యలో పలుగున్నారు , భక్తులు స్వయముగా నెయ్యి దీపాలతో దామోదర కృష్ణుడు మరియు శ్రీ శ్రీ కృష్ణ బలరాముని విగ్రహాలను ఆరాధిం చినారు.

## వాటర్ టాక్స్ పేరుతో దోపిడీ



అనకాపల్లి : పట్టణంలో జీవిఎంసీ అధికారులు వాటర్ టాక్స్ పేరుతో ప్రజలను దోచుకుంటున్నారని కాంగ్రెస్‌పార్టీ సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోరిబిల్లి పరి విమర్శించారు. స్దానిక చింతావారి వీధిలో ఆయన పర్యటించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గతంలో రోడ్డు విస్తరించారని చెప్పారు. అప్పటిలో పైపులు తొలగించా లన్నారు. తిరిగి వాటిని పునరుద్దరించకపోగా, వంద నుండి రెండు వందరూపాయలు ఉన్న వాటర్ టాక్సను 2500 నుండి 3000 వరకు పెంచడం ఎంతవరకు సమంజసం అని నిలదీసారు. వెంటనే పెంచిన పన్నులు చెల్లిం చాలని డిమాండ్ నోటీసులు జారీ చేసి, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని చెప్పారు. వెంటనే పెంచిన పన్నులు ఉపసంహరించు కోవాలని గతంలో ఉన్న వాటర్ టాక్సను మాత్రమే, వసూలు చేయాలని కోరారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగాల్సి ఉంటుందని హెచ్చరించారు.

## పేదల పార్టీ టీడీపీ పార్టీ

### అయ్యన్న యువసేన అధ్యక్షులు చింతకాయల విజయ్



నర్సీపట్నం : పేదల పార్టీ టీడీపీ పార్టీ అని అయ్యన్న యువసేన అధ్యక్షులు చింతకాయల విజయ్ అన్నారు. సోమవారం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీలోని 8వవార్డులో ఆయన పర్యటించారు. అడుగడుగునా విజయ్‌కు మహిళలు బ్రహ్మరథంపట్టారు. హారతులు ఇచ్చి ఆశీర్వదించారు.

ఈ సందర్భంగా విజయ్ ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు.

ఈసందర్భంగా విజయ్ మాట్లాడుతూ పేదల సంక్షేమానికి తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేస్తుం దన్నారు.

చంద్రబాబు హయంలో రాష్ట్రం, మంత్రి అయ్యన్న హయాంలో నియోజ కవర్గంలో అభివృద్ధి బాటలో పయనిస్తున్నా యన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వెలమలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- వెలమలను బీసీ 'ఎ'లో చేర్చి రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి
- ఎన్టీఆర్, వైఎస్ఆర్ హయాంలో వెలమలకు గుర్తింపు ఉండేది
- వెలమ జాతి అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలి
- ఆత్మీయ సమావేశంలో వెలమ నేతల డిమాండ్



విశాఖ సిటీ : రాష్టంలో వివిధ కులాలకు ప్రత్యేక కార్పొరేషన్లను ఏర్పాటు చేసి ఆయా కులాలకు లబ్ధి చేకూరుస్తున్న ప్రభుత్వాలు ఉత్తరాంధ్ర జిల్లాలలో ప్రాబల్యం కలిగి ఉన్న వెలమ కులానికి ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని విశాఖ నగర వెలమ నేతలు డిమాండ్ చేశారు. మురళీనగర్, మాధవధార, ఎన్‌జిజిఓస్ కాలనీల వెలమ సంక్షేమ సంఘం ఆత్మీయ సమావేశాన్ని మురళీనగర్‌లో ఏర్పాటు చేశారు. సంఘం అధ్యక్షు పాశల సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నన్నయ్య యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ముర్రు ముత్యాలనాయుడు , ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్, మాజీ ఎమ్మెల్యే తైనాల విజయకుమార్, విశాఖ నగర ట్రాఫిక్ ఏసీపీ కింజరాపు ప్రభాకర్, రాష్ట్ర మునిసిపల్ కార్పొరేషన్స్ కాంట్రాక్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు రొంగలి జగన్నాధం, ప్రముఖ వ్యాపారవేత్త, సంఘ సేవకుడు చొక్కాకుల ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చొక్కాకుల వెంకటరావు, జీవిఎంసి మాజీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ పైలా ముత్యాల నాయుడు, ఉత్తరాంధ్ర పూర్వ వెలమ సంఘం అధ్యక్షుడు చలుమూరి అప్పల సత్యనారాయణ, ప్రముఖ వ్యాపారవేత్త, సంఘ సేవకుడు, స్థానిక వెలమ సంఘం గౌరవాధ్యక్షుడు బోకం శ్రీనివాస్ సభను అలంకరించారు.

ముందుగా ఉపాధ్యాయ సంఘ ఉద్యమ నేత, దివంగత గుల్లిపల్లి సింహాద్రప్పడు మాస్టారు మృతికి సంతాపసూచకంగా ఘన నివాళులర్పించారు.

అనంతరం సంఘ అధ్యక్షుడు పాశల సూర్యనారాయణ మాట్లాడుతూ ఉత్తర నియోజకవర్గంలో వెలమ కులస్తులు సుమారు 40 వేల మంది ఓటర్లుండగా 38, 39 వార్డులలో 8 వేల మందికి పైచిలుకు ఉన్నారని తెలియజేశారు. అయినప్పటికీ ఈ వార్డులలో వెలమ కులానికి సరైన ప్రాతినిధ్యం లేదని అన్నారు.

ఈ కార్యక్రమంలో నన్నయ్య యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ముర్రు ముత్యాలనాయుడు మాట్లాడుతూ వెలమ జాతి అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. జనాభా ప్రాతిపదికగా చూస్తే వెలమలు అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికపరంగా ఎదగలేకపోవడానికి అనైక్యతే కారణమని విశ్లేషించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తైనాల విజయకుమార్ మాట్లాడుతూ ఒకప్పుడు జిల్లా రాజకీయాలని శాసించే వెలమ జాతికి నేడు ప్రాధాన్యత లేకుండా చేశారన్నారు. వెలమకు అన్యాయం చేస్తే ఏ పార్టీకైనా తగు గుణపాఠం చెబుతామన్నారు.

వెలమ సోదరులందరూ జిల్లా స్థాయిలో ఏకంకావాలని పిలుపునిచ్చారు.

ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ జాతి మొత్తం రాష్ట్ర స్థాయిలో ఏక తాటిపైకి వచ్చి సంఘాన్ని ఏర్పాటు చేస్తే కేంద్ర ప్రభుత్వం ద్వారా 5 ఎకరాల స్థలాన్ని మంజూరు చేయిస్తానన్నారు. వెలమల ఉన్నత విద్య అభివృద్ధికి కృషి చేసి, ఉన్నత చదువులు, పదవులు పొందేందుకు సహకరించాలని అన్నారు.


విశాఖ నగర ట్రాఫిక్ ఏసీపీ కింజరాపు ప్రభాకర్ మాట్లాడుతూ వెలమలలో బాగా వెనుకబడిన వారికి అన్ని విధాలా సహకరించాలని పిలుపునిచ్చారు.

ప్రముఖ వ్యాపారవేత్త, సంఘ సేవకుడు, చొక్కాకుల ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చొక్కాకుల వెంకటరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ సంఘ పటిష్టతకు అందరూ కలిసి కృషి చేయాలని, అప్పుడే కులస్తుల విలువ, సంఘీభావం తెలిసివస్తుందని అన్నారు. సంఘ సభ్యుల అభివృద్ధికి తన వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

రాష్ట్ర మునిసిపల్ కార్పొరేషన్స్ కాంట్రాక్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు రొంగలి జగన్నాధం మాట్లాడుతూ విశాఖ నగరంలో వెలమ జాతి 2,50,000 పైచిలుకు జనాభా కలిగి ఉన్నారని తెలియజేశారు. గతంలో ఎన్టీఆర్, వైఎస్ఆర్‌లు వెలమలకు న్యాయం చేసినా, ప్రస్తుత పాలకులు వెలమలకు ప్రాధాన్యత లేకుండా చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో వెలమ సామాజిక వర్గానికి నాలుగు సీట్లు కేటాయించేవారని, నేడు జాతికి గుర్తింపు లేకుండా చేసే ప్రయత్నం జరుగుతోందన్నారు. చివరకు వెలమల మనుగడకే ప్రమాదం ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

రానున్న ఎన్నికల్లో అన్ని పార్టీలు తమ జాతికి అధిక ప్రాధాన్యతనివ్వాలని, ఏ పార్టీ వారు వెలమలకు గుర్తింపునిస్తారో వారికే తమ జాతి గుర్తింపునిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వెలమ సంఘం కార్యదర్శి వెన్నెల సూర్యనారాయణ, కోశాధికారి లాలం జానకీరాం, ఉపాధ్యక్షులు పాడుపురెడ్డి సన్యాశిరావు, అడిగర్ల ప్రసాద్‌లతో పాటు ఉత్తర నియోజకవర్గంలో ఉన్న వెలమ సంఘం నాయకులు, కులస్తులు, తదితరులు సమావేశానికి అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# ఫొటోగ్రఫీ పోటీల విజేతలకు బహుమతులు అందజేసిన ముఖ్యమంత్రి





విశాఖపట్నం : ఆంధ్ర ప్రదేశ్ ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ 179వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఈ యేడాది ఆగస్టు 19న నిర్వహించిన 17వ ఆంధ్ర ప్రదేశ్ ఫోటోగ్రఫీ పోటీల విజేతలకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు సోమవారం బహుమతులు అందజేశారు. ఉండవల్లి ప్రజావేదిక లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజేతలను చంద్రబాబు నాయుడు అభినందించారు. ఈ పోటీలు మొత్తం మూడు విభాగాల్లో నిర్వహించి ప్రతి విభాగంలోనూ ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ఐదు ప్రోత్సాహక బహుమతులు ప్రకటించడం జరిగింది. ఈ పోటీల్లో రాష్ట్ర వ్యాప్తంగా 80 ఎంట్రీలు, 500 కు పైగా ఫోటోలు రాగా న్యాయ నిర్ణేతలు ఉత్తమ ఫోటోలు ఎంపిక చేశారు. పోటీలను ఆంధ్ర ప్రదేశ్ పర్యాటక శాఖ, ఆంధ్ర ప్రదేశ్ సాంస్కృతిక శాఖ మరియు స్పోర్ట్సు అధారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ సహకారంతో నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతులు అందజేస్తూ పోటీల నిర్వాహకులను ముఖ్యమంత్రి అభినందించారు. అనంతరం ఫోటోగ్రాఫర్ నుండి కెమెరా తీసుకొని కొంచెంసేపు ఫోటోలు తీస్తూ అందరినీ అలరించారు.

విజేతలు:

మొదటి విభాగం - ప్రకృతి

మొదటి బహుమతి - పి శ్రీనివాస్ - ఈనాడు, కాకినాడ

ద్వితీయ బహుమతి - పి సింహాచలం - ఈనాడు - తిరుపతి

తృతీయ బహుమతి - వి పెద్దిరాజు - ది హిందూ - విజయవాడ

ప్రోత్సాహక బహుమతులు: కే గిరిబాబు - మనం - తిరుపతి; పి మారుతి - వార్త - అనంతపూర్; పి రాజారావు - ఫ్రీలాన్స్ - విశాఖపట్నం; వై వి వి సత్యనారాయణ - ఈనాడు - ఒంగోలు; అర్ నరేంద్ర - వైజాగ్ టైమ్స్ - విశాఖపట్నం

**రెండవ విభాగం - జానపద కళలు - క్రీడలు**

మొదటి బహుమతి - జి మహేష్ - ది టైమ్స్ ఆఫ్ ఇండియా - విజయవాడ

ద్వితీయ బహుమతి - కె ఆర్ దీపక్ - ది హిందూ - విశాఖపట్నం

తృతీయ బహుమతి - కె చక్రపాణి - సాక్షి - విజయవాడ

ప్రోత్సాహక బహుమతులు: వి వి ఆర్ ఉమామహేశ్వర రావు - ఆంధ్ర జ్యోతి - గుంటూరు; అర్ నరేంద్ర - వైజాగ్ టైమ్స్ - విశాఖపట్నం; సి హెచ్ నారాయణరావు - డెక్కన్ క్రానికల్ - విజయవాడ; ఆర్ లావణ్య కుమార్ - ఆంధ్ర జ్యోతి - తిరుపతి; సి హెచ్ విజయభాస్కర రావు - ది హిందూ - విజయవాడ.

**మూడవ విభాగం - వార్తా చిత్రాలు**

మొదటి బహుమతి: వై రామకృష్ణ - ఆంధ్ర జ్యోతి - విశాఖపట్నం

ద్వితీయ బహుమతి: జి వీరేష్ - సాక్షి - అనంతపూర్

తృతీయ బహుమతి: బి మరిడయ్య - ఈనాడు - విజయవాడ

ప్రోత్సాహక బహుమతులు : టి వీరభగవాన్ - సాక్షి - విజయవాడ; మాల్యాద్రి నందా - వార్త - నెల్లూరు; వై శ్రీనివాస రావు - ఈనాడు - రాజమహేంద్రవరం; ఎస్ డి జకీర్ - ఆంధ్ర జ్యోతి - నెల్లూరు; ఐ సుబ్రహ్మణ్యం - సాక్షి - తిరుపతి.

బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ సాంబశివ రావు, కార్యదర్శి రూబెన్, సంయుక్త కార్యదర్శి సుమన్ రెడ్డి, కోశాధికారి రమణ, సీనియర్ ఫోటో జర్నలిస్ట్ జి వి నారాయణ, పార్ధసారధి తదితరులు పాల్గొన్నారు.

అనంతరం జర్నలిస్టుల గృహ నిర్మాణం కోసం అమరావతిలో 25 ఎకరాలు కేటాయించనందుకు ఫోటో జర్నలిస్టులు ముఖ్యమంత్రిని గజమాలతో సత్కరించారు.

# ముంబయి వన్డేలో భారత్ ఘన విజయం




ముంబై: విండీస్‌తో జరిగిన నాలుగో వన్డేలో భారత్ ఘన విజయం సాధించింది. ఐదు వన్డేల సిరీస్‌లో 2-1 ఆధిక్యంతో ముందుకు దూసుకెళ్లింది. బ్రబౌర్న్ స్టేడియంలో జరిగిన నాలుగో వన్డేలో భారత్ 224 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్ పరుగులతో స్టేడియాన్ని హోరెత్తించింది. ఓపెనర్ రోహిత్ శర్మ, అంబటి రాయుడు సెంచరీలతో చెలరేగిపోయారు. శిఖర్ ధవన్ (38), విరాట్ కోహ్లీ (16) పరుగులకే ఔటైనప్పటికీ రోహిత్ శర్మ, రాయుడు క్రీజులో నిలదొక్కుకుని చెలరేగిపోయారు. బౌండరీలతో హోరెత్తించారు.

తొలుత రోహిత్ శర్మ సెంచరీ పూర్తి చేసుకోగా, ఆ తర్వాత కాసేపటికే రాయుడు కూడా సెంచరీ పూర్తి చేసుకున్నాడు. కెరీర్‌లో 21వ సెంచరీ పూర్తి చేసుకున్న రోహిత్ డబుల్ సెంచరీ దిశగా దూసుకుపోతున్నట్టు కనిపించాడు. అయితే, 162 పరుగుల వద్ద నర్స్‌కు వికెట్ సమర్పించుకుని పెవిలియన్ చేరాడు. ఆ వెంటనే సెంచరీ పూర్తి చేసుకున్న రాయుడు కూడా రనౌట్ అయ్యాడు. వీరిద్దరూ క్రీజులో ఉన్నంత వరకు పరుగుల వరద పారింది. ధోనీ 23 పరుగులు చేసి ఔటవగా, చివరల్లో కేదార్ జాదవ్ 7 బంతుల్లో మూడు ఫోర్లతో 16 పరుగులు చేసి స్కోరును 370 దాటించాడు. రవీంద్ర జడేజా 7 పరుగులు చేశాడు. దీంతో నిర్ణీత 50 ఓవర్లలో భారత్ 5 వికెట్ల నష్టానికి 377 పరుగులు చేసింది.

అనంతరం 378 పరుగుల భారీ విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన విండీస్‌కు 20 పరుగుల వద్ద భారీ ఎదురుదెబ్బ తగిలింది. అదే స్కోరు వద్ద మూడు వికెట్లు కోల్పోయింది. ఇక, ఆ తర్వాత ఏ దశలోనూ విండీస్ కోలుకోలేకపోయింది. భారత బౌలర్లు ఖలీల్ అహ్మద్, కుల్దీప్ యాదవ్‌లు విండీస్‌ను మరింత ఒత్తిడిలోకి నెట్టేశారు. చెరో మూడు వికెట్లు తీసి భరతం పట్టారు. 47 పరుగులకే సగం వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయిన విండీస్ వంద పరుగుల్లోపే ఆలౌట్ అవుతుందని భావించారు. అయితే, కెప్టెన్ జాసన్ హోల్డర్ ఒంటరి పోరాటంతో స్కోరు బోర్డు ముందుకు కదిలింది. విండీస్ ఆటగాళ్లలో హోల్డర్ చేసిన 54 పరుగులే అత్యధికం. మార్లన్ శామ్యూల్స్ 18, కీమో పావెల్ 19 పరుగులు చేశారు. మిగతా వారందరూ ఘోరంగా విఫలమయ్యారు. 36.2 ఓవర్లలో 153 పరుగులకు ఆలౌటై 224 పరుగుల భారీ తేడాతో విండీస్ ఓటమి పాలైంది.

ఐదు వన్డేల సిరీస్‌లో తొలి వన్డేలో కోహ్లీ సేన విజయం సాధించగా, విశాఖలో జరిగిన రెండో వన్డేలో ఫలితం తేలలేదు. పుణెలో జరిగిన మూడో వన్డేలో విండీస్ విజయం సాధించగా, తాజా వన్డేను భారత్ కైవసం చేసుకుంది.

దీంతో తిరువనంతపురంలో నవంబరు 1న జరగనున్న చివరి వన్డే రెండు జట్లకు కీలకం కానుంది.

# కనక మహాలక్ష్మి ఆలయంనందు జరుగు వివిధ పూజా కార్యక్రమములు



బురుజుపేట: విశాఖ మహానగరంలో వెలసిన శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానమైన దత్తత దేవాలయము శ్రీ సీతారామ చంద్రస్వామి వారి దేవస్థానము నందు (జగదాంబ జంక్షన్ దరి) అంబికాబాగ్ వద్ద రామ చంద్రస్వామి వారికి పునర్వసు నక్షత్రమున అభిషేకము నిర్వహించబడునని శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థాన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎన్‌జె మాధవి ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజున స్వామి వార్లకు పంచామృతాభిషేకం నిర్వహించబడి అనంతరం విశేష అలంకరణ, ప్రసాద వితరణ గావించబడునని తెలిపారు. పూజా రుసుముగా కేవలం రూ. 300లు వసూలు చేసెదరు. నవంబర్ 3న బహుళ ఏకాదశి పర్వదినంగా స్వామి వారికి ఆరోజు కల్యాణం జరుపబడును. దీనికి కూడా పూజా రుసుముగా రూ. 300లు వసూలు చేసెదరు.

అలాగే ప్రతీ మంగళవారం ఆంజనేయ స్వామి వార్కి తమలపాకుల పూజ నిర్వహింపబడునని, దానికి కూడా పూజా రుసుముగా రూ. 300లు వసూలు చేసెదరని తెలిపారు. అదే ఆలయ ప్రాంగణంలో ఉన్న గోశాల వద్ద ప్రతీ శనివారం గోపూజ నిర్వహించబడునని దానికి పూజా రుసుముగా కేవలం రూ. 51 నిర్వహించెదరని తెలియజేశారు. 30వ తేదీన శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానములో 108 స్వర్ణ పుష్పములతో పూజ చేయించుకొనుటకు రుసుముగా రూ. 1,116లు కలదని, ఈ పూజకు దంపతులు అనుమతించబడుదురని ఆమె పేర్కొన్నారు.



విశాఖపట్నం పినాకిల్ ఆసుపత్రిలో గుండె పోటు తో చికిత్స పొందుతున్న మాజీ స్పీకర్ కావలి ప్రతిభా భారతి, అనారోగ్యంతో బాధపడుతున్న జస్టిస్ పున్నయ్యలను పరామర్శించిన రాష్ట్ర ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు. ప్రతిభా భారతి, జస్టిస్ పున్నయ్యల ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లును అడిగితెలుసుకున్న యనమల రామకృష్ణుడు

# వైఫై సదుపాయంతో గ్రామీణాభివృద్ధి



అమరావతి: ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైబర్ నెట్, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా అధికారులతో మంత్రి నారా లోకేష్ సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో వైఫై సదుపాయం కల్పించడంపై ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైబర్ నెట్ అధికారులతో చర్చించారు. 12,918 గ్రామాల్లో వైఫై సేవలు అందించాలి. దీనికి కావాల్సిన ఏర్పాట్లు త్వరితగతిన చెయ్యాలి అని మంత్రి అధికారులను ఆదేశించారు. ఇందుకు గాను వైఫై హాట్ స్పాట్స్ ఏర్పాటు 5 ఏళ్ల పాటు నిర్వహణ కోసం సుమారుగా 216 కోట్లు అవుతుంది అని అధికారులు మంత్రి నారా లోకేష్ దృష్టి కి తీసుకొచ్చారు. ప్రస్తుతం రైల్వేస్టేషన్స్‌లో అనుసరిస్తున్న విధానం అమలు చెయ్యాలి అని మంత్రి లోకేష్ సూచించారు. గూగుల్ లాంటి సంస్థలతో ఒప్పందం చేసుకోవడం ద్వారా యాడ్స్ రూపంలో కొంత మేర లబ్ది చేకూరుతుంది... దీని వలన ప్రభుత్వం మీద పెద్దగా భారం లేకుండా ప్రజలకు ప్రతీ గ్రామంలో వైఫై సదుపాయం కల్పించే మోడల్ అమలు చెయ్యాలి అని లోకేష్ అన్నారు. మియావాకి మోడల్ లో తక్కువ ప్రదేశంలో ఎక్కువ చెట్లు, శాస్త్రీయ పద్దతిలో భూమిని సిద్ధం చెయ్యడం ద్వారా కేవలం 2 ఏళ్ల నిర్వహణతో ప్రకృతి వానలు ఏర్పాటు అవుతాయి అని మంత్రి అన్నారు.

ఇప్పటికే మూడు గ్రామాల్లో 2 ఎకరాల్లో చేసిన పైలెట్ ప్రాజెక్ట్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం విజయవంతం అయ్యింది. ఆ తరువాత స్వచ్ఛ ధార కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో స్వచ్ఛమైన తాగునీరు అందించే లక్ష్యంతో ఓవర్ హెడ్ ట్యాంక్స్ శుభ్రం చేసే కార్యక్రమం స్వచ్ఛ ధార.

ఇప్పటికే కృష్ణా జిల్లాలో ఉన్న 1600 ఓవర్ హెడ్ ట్యాంక్స్ శుభ్రం చేసే కార్యక్రమం పూర్తి అయ్యింది. తరువాత పశ్చిమగోదావరి జిల్లాలో ఈ కార్యక్రమం ప్రారంభం కాబోతోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 30 వేల ఓవర్ హెడ్ ట్యాంక్స్ ని 6 నెలల్లో శుభ్రం చేసే కార్యక్రమం పూర్తి అయ్యేలా కార్యాచరణ సిద్ధం చెయ్యాలి అని మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు.

గత సంవత్సరంతో పోల్చుకుంటే మలేరియా, డెంగ్యూ కేసుల సంఖ్య తగ్గినా ఇంకా చెయ్యాల్సింది చాలా ఉంది. వైద్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని మలేరియా, డెంగ్యూ ఉన్న గ్రామాలు, మండలాలు గుర్తించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి అని లోకేష్ అధికారులకు సూచించారు. ఆ తరువాత గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులతో ప్రకృతి వైపరీత్యాల సమయంలో తాగునీటి సరఫరా పై చర్చించారు... ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తల ఎమర్జెన్సీ మెజర్స్ డిజాస్టర్ ప్లాన్‌ని సిద్ధం చెయ్యాలి అని నిర్ణయం తీసుకున్నారు. తాగునీటి సరఫరా కి ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలి అని నిర్ణయించా రు. అత్యవసర పరికరాలు, జనరేటర్లు, పైపులు, కెమికల్స్ ఇలా అన్ని ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే విధంగా తీర ప్రాంతంలో శాశ్వత ఏర్పాట్లు చెయ్యాలి అని మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ జవహర్ రెడ్డి,డైరెక్టర్ రంజిత్ బాషా,వాటర్ గ్రిడ్ ఎండి భరత్ గుప్తా, ఫైబర్ నెట్ మ్యానేజింగ్ డైరెక్టర్ దినేష్, సంబంధిత అధి కారులు పాల్గొన్నారు.


## నాకు రక్షణ కల్పించండి

### సుప్రీంను ఆశ్రయించిన సతీష్ సానా

ఢిల్లీ: తన స్టేట్‌మెంట్‌తో స్వతంత్ర విచారణ సంస్థ సీబీఐలో చిచ్చు రేపిన హైదరాబాద్ వ్యాపారవేత్త సతీష్ సానా తనకు రక్షణ కల్పించాల్సిందిగా కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించా రు. తను విచారణకు హాజరు కావాల్సిందిగా సీబీఐ సమన్లు పంప డంతో తనకు రక్షణ కల్పించాలని సుప్రీం కోర్టును కోరారు. మాంసం వ్యాపారి మోయిన్ ఖురేషీ కేసులో తనను ఎలాంటి విచారణ చేయ కూడదని చెప్తూ కేసును విచారణ చేస్తున్న సీబీఐ స్పెషల్ డైరెక్టర్ రాకేష్ అస్తానాకు రూ. 2 కోట్లు లంచం ఇచ్చినట్లు పేర్కొన్నారు. డిసెంబర్ 2017 నుంచి 10 నెలల పాటు ఇన్‌స్టాల మెంట్ పద్ధతిలో చెల్లించినట్లు తన స్టేట్‌మెంట్‌లో పేర్కొన్నారు సతీష్ సానా. ఇక డబ్బులు ఇవ్వడం గతేడాది డిసెంబర్ నుంచి ప్రారంభమైనట్లు సతీష్ వెల్లడించాడు.




LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans, Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com